Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 123, పేజీలు - 08
సోమవారం, జూలై 24, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కాంగ్రెస్ బాటలో బీజేపీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ సొంత పార్టీలోని తన వ్యతిరేక వర్గీయులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. జాతీయ నాయకత్వానికి తనపై కొందరు లేనిపోని ఫిర్యాదులు చేశారని, ఇకనైనా అలాంటి వాటిని మానుకోవాలని హితవు పలికారు. కిషన్‌రెడ్డినైనా ప్రశాంతంగా పనిచేసుకోనివ్వాలని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. అంటే ఇలాంటి వాతావరణం ఒకప్పుడు బీజేపీకి ఉండేదా.? బీజేపీలోనూ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని అనుకుంటారా.? అనుకోవడం ఏంటి ఏకంగా జరుగుతుంటే మొన్నటిదాకా చీలికలకు పీలికలకు కాంగ్రెస్ చిరునామాగా ఉండేది. కానీ, ఇప్పుడది ఐక్యతారాగం ఆలపిస్తోంది. ఎవరికి వారే కాకుండా మనమంతా ఒకటే అనే సంకేతాలు ఇస్తోంది. అదేం దౌర్భగ్యామో తెలియదు కానీ బీజేపీ కాంగ్రెస్ బాటలో నడుస్తోంది.

### కాంగ్రెస్‌లో కుదుటపడుతున్నాయి

నా మీద కొందరు ఫిర్యాదులు చేశారు. అయినా సరే కార్యకర్తలంతా బీజేపీ కోసం పనిచేస్తున్నారు. మోదీ పార్టీ ద్వారా మాత్రమే ఎమ్మెల్యేలు కావాలని

6లో ▶

### మణిపూర్ క్రీడాకారులకు అండగా

## తమిళనాడు ప్రభుత్వం

### - సీఎం స్టాలిన్ సంచలన నిర్ణయం

**బెంగళూరు (ప్రశ్న న్యూస్)** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆదివారం కీలక ప్రకటన చేశారు. రెండు నెలలకు పైగా మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని క్రీడాకారులను తమిళనాడు రాష్ట్రంలో శిక్షణ కోసం ఆహ్వానించారు. ఈ విషయంలో వారికి రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి ఉదయనిధి అన్ని సౌకర్యాలు కల్పిస్తారని హామీ ఇచ్చారు. మణిపూర్‌లోని క్రీడాకారులు ఖేలో ఇండియా, ఆసియా క్రీడల వంటి ఈవెంట్‌లలో శిక్షణ పొందేందుకు అక్కడి పరిస్థితి అనుకూలంగా లేదని సీఎం స్టాలిన్ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడులోని మణిపూర్ క్రీడాకారులకు ఏర్పాట్లు చేయాలని యువజన సంక్షేమం, క్రీడల అభివృద్ధి శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర క్రీడా విభాగం తరపున "అధిక-నాణ్యత" సౌకర్యాలు కల్పిస్తామని ఉదయనిధి హామీ ఇచ్చారు. ఇక, ఖేలో ఇండియా గేమ్స్- 2024 ఎడిషన్‌కు తమిళనాడు ఆతిథ్యం ఇవ్వనున్న సంగతి తెలిసిందే. మణిపూర్ ఛాంపియన్‌లను, ముఖ్యంగా మహిళా ఛాంపియన్‌లను ఉత్పత్తి చేయడానికి ప్రసిద్ధి చెందిందని స్టాలిన్ పేర్కొన్నారు. అయితే

6లో ▶

### విభిన్నంగా చంద్రబాబు

## ప్రచార వ్యూహం

### - ఎన్నికల కోసం పక్కాగా రెడీ అవుతున్న టీడీపీ

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికల వాతావరణం ఊపందుకుంది. తెలంగాణతో పాటు ఎన్నికలు వస్తాయని చాలా మంది అనుకుంటున్నారు. కానీ ఎన్నికలకు వెళ్లాలా వద్దా అన్నది సీఎం జగన్ చాయిస్. ఆయన మాత్రం మైండ్ గేమ్ కు పాల్పడుతున్నారని ముందస్తు ఆలోచనే లేదని పార్టీ నేతలకు చెబుతున్నారు. అయినా సరే ఆ తర్వాత మరో ఐదు నెలల్లోనే ఎన్నికలు జరగనున్నందున ఆ వేడి కంటిన్యూ చేయాలనుకుంటున్నారు. ఓ వైపు లోకేష్ పాదయాత్ర వచ్చే ఏడాది వరకూ సాగనుంది. చంద్రబాబు కూడా మరో వైపు ప్రజల్లోకి వెళ్లబోతున్నారు.

### గ్రామాల్లో బస చేయాలని చంద్రబాబు నిర్ణయం

చంద్రబాబు ప్రచార పర్యటనలు విభిన్నంగా సాగనున్నాయి. ప్రచార కార్యక్రమాల్లో గ్రామాల్లో రాత్రిపూట బస చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. రాబోయే ఎన్నికలకు ముందుగానే పార్టీ ప్రచారాన్ని ఉధృతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈక్రమంలో రాత్రి బసలో పార్టీ నేతలు, స్థానికులతో సమావేశమవుతారు. పార్టీ నాయకులను కలవడానికి ఎక్కువ సమయం కేటాయించాలనే

6లో ▶

### టార్గెట్

## అధికారం

### కాంగ్రెస్ వందరోజుల ప్రణాళిక

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మరికొద్ది రోజుల్లో ఎన్నికల ప్రకటన రాబోతోంది. ఇప్పటికే కర్ణాటక ఎన్నికల విజయంతో ఊపు మీద ఉన్న కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణలోనూ అధికారాన్ని కైవసం చేసుకోవాలని భావిస్తోంది. ఇందులో బాగానే గత కొద్దిరోజులుగా చేరికలతో మంచి జోష్ మీద కనిపిస్తోంది. సీనియర్లంతా ఐక్యత రాగం ఆలపిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ 2004 నాటి తీరును ప్రదర్శిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణలో బలమైన భారత రాష్ట్ర సమితిని ఢీకొట్టేందుకు మరింత పకడ్బందీ ప్రణాళిక అవసరమని నిర్ణయించుకుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ ఇన్చార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే అధ్యక్షతన కీలక సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, పీసీసీ సభ్యులు పాల్గొన్నారు.

### టార్గెట్ 100 రోజులు

వచ్చే నవంబర్లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. అయితే గతంలో మాదిరి

6లో ▶

## కేసీఆర్ మరో అస్త్రం

- ఎన్నికల వేళ మరో కొత్త స్కీం తీసుకొచ్చి కేసీఆర్ ప్రభుత్వం
- మైనార్టీలకు లక్ష రూపాయల సాయం స్కీం జీవో విడుదల
- త్వరలోనే విధి విధానాలు విడుదల చేయనున్న సర్కారు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మైనార్టీలకు తెలంగాణ సర్కారు శుభవార్త వినిపించింది. రాష్ట్రంలోని అన్ని వర్గాలు ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కొత్త పథకాలను తీసుకొస్తోంది. గతంలో దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చిన కేసీఆర్ సర్కారు నెల కింద వెనుకబడిన చేతివృత్తులు, కులవృత్తుల వారికి చేయూతనిచ్చేందుకు లక్ష రూపాయల ఆర్థిక సాయం పథకాన్ని ప్రారంభించింది.

6లో ▶

## ఏపీలో మరో కొత్త రాజకీయ పార్టీ

### - ప్రకటించిన రామచంద్ర యాదవ్

**చిత్తూరు (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ప్రధాన పార్టీలన్నీ ఇప్పటికే ప్రచారం పర్వాన్ని ప్రారంభించి నిత్యం జనంలోనే వుంటున్నాయి. మరోసారి అధికారాని

6లో ▶

### వివేకా కేసులో అవినాష్ రెడ్డి

## అనూహ్య నిర్ణయం

### - కీలక అంశాలను ప్రస్తావిస్తూ సీబీఐ కి లేఖ

కడప (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలను ఎదుర్కొంటోన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కడప లోక్‌సభ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి అనూహ్య నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇప్పటివరకు సాగిన దర్యాప్తు వ్యవహారంపై కొత్త సీబీఐ డైరెక్టర్‌కు లేఖ రాశారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో అవినాష్ రెడ్డి ఇప్పటికే చాలాసార్లు సీబీఐ నుంచి నోటీసులను అందుకున్నారు. విచారణకూ హాజరయ్యారు. తాను అన్ని విషయాలను సీబీఐ అధికారులకు తెలియజేశానని అవినాష్ రెడ్డి పదే పదే చెబుతూ వస్తోన్నారు. వివేకా హత్యకేసులో తన వద్ద ఉన్న సమాచారం మొత్తాన్నీ వారికి వివరించానని, ఇందులో దాచిపెట్టాల్సిన అంశాలేవీ లేవంటూ ముందునుంచీ చెబుతూ వస్తోన్నారాయన. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చోటు చేసుకున్న హైప్రొఫైల్ మర్డర్ కేసు ఇది. 2019 మార్చి 15వ తేదీన పులివెందులలోని తన నివాసంలో వైఎస్ వివేకానంద రెడ్డి దారుణహత్యకు గురయ్యారు. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజుల

6లో ▶

## వేరే పార్టీల నుంచి వస్తేనే ప్రాధాన్యత ఇస్తారా

### - పార్టీ అధిష్ఠానంపై పొన్నం ప్రభాకర్ ఆక్రందన

- కాంగ్రెస్‌లో మరో అసంతృప్తి గళం
- ఎన్నికల కమిటీలో కనిపించని పొన్నం ప్రభాకర్ పేరు
- అధిష్ఠానం తీరుపై అసంతృప్తితో ఉన్న పొన్నం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్దీ రాష్ట్రంలోని ప్రధాన పార్టీల్లో ఆసక్తికర పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. అటు అధికార పార్టీతో పాటు ఇటు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి గళాలు గట్టిగానే వినిపిస్తున్నాయి. కాంగ్రెస్‌లో ఈ అసంతృప్తి గళాలు వినిపించటం మామూలే అంటారా కానీ ఈసారి కీలక నేతే పార్టీ అధిష్ఠానం వ్యవహరించిన తీరుపై ఆక్రందన వ్యక్తం చేశారు. వేరే పార్టీల నుంచి వస్తేనే ప్రాధాన్యత ఇస్తారా లేకుండా అస్సలు

6లో ▶

## కుండపోత కంటిన్యూస్

- మరో బిగ్ అలర్ట్ ఇచ్చిన వాతావరణ శాఖ
- మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణను వర్షాలు వదలట్లేదు. గత వారం రోజులుగా వరుణుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. మొదట్లో ముసుర్లతో వణికించిన వాన మెల్లగా భారీ నుంచి అతి భారీ వర్షాలుగా మారి భయపెడుతోంది. ఇక హైదరాబాద్‌లో అయితే ఎడతెరపి లేకుండా వర్షం పడుతూనే ఉంది ఎప్పుడు గ్యాప్ ఇస్తుందో కూడా తెలియట్లేదు. దీంతో నగరవాసులు బయటకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. ఇదిలా ఉంటే భారీ వర్షాల కారణంగా ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం విద్యాసంస్థలకు మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించింది. కాగా నాలుగు రోజుల తర్వాతా నేటి నుంచి మళ్లీ విద్యా సంస్థలు తెరుచుకోనున్నాయి.

6లో ▶

BHARAT RASHTRA SAMITHI
భారత రాష్ట్ర సమితి

## బీఆర్ఎస్‌లో ఏం జరుగుతుంది.?

- ఎన్నికల ముందు బీఆర్ఎస్‌కు ఊహించిన షాక్
- గద్వాల నియోజకవర్గం నుంచి 42 మంది కాంగ్రెస్‌లోకి
- గద్వాలలో అన్ని నియోజకవర్గాల్లో గెలుస్తామని రేవంత్ ధీమా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికల హీట్ అప్పుడే మొదలైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీల్లో ఎప్పటికప్పుడు సమీకరణాలు మారిపోతూ రసవత్తరంగా తయారవుతున్నాయి. అయితే ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీకి గులాబీ నేతలు షాకుల మీద షాకులు ఇస్తున్నారు. పార్టీ నాయకత్వం మీద వ్యతిరేఖతో పట్టించుకోవట్లేదన్న అసంతృప్తో వేరే పార్టీల నుంచి వస్తున్న ఆఫర్లో మొత్తానికి జంపింగ్ జపాంగులు మాత్రం గట్టిగానే జరుగుతున్నాయి. అయితే ఇప్పటికే పలువురు కీలక నేతలు పార్టీలు మారగా వారిలో ఎక్కువ మంది మాత్రం రాష్ట్రంలో మాంచి ఫామ్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్‌కు ఊహించని షాక్ తగిలింది. ఒక్కసారిగా 42 మంది సిట్టింగులు పార్టీ మారిపోయి హస్తం గూటికి చేరారు. అయితే కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కీలక నేత, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా కాంగ్రెస్‌లోకి రావటంతో పాలమూరు నుంచి కూడా గట్టిగానే చేరికలు మొదలయ్యాడు. ఈ క్రమంలోనే గద్వాల జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ సరిత ఇటీవలే బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం

6లో ▶

### మళ్లీ ఉగ్రరూపం దాల్చిన

## యమునా

### - అప్రమత్తమైన ఢిల్లీ అధికారులు

6లో ▶

## బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ డివిజన్ లోని సెవెన్ హిల్స్ కాలనీ, ఉప్పల్ పోచమ్మ గుడి, బొప్పన్ చెరువు అమ్మవార్లను బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మా రెడ్డి అమ్మవార్లను దర్శనం చేసుకొని ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ మున్సిపల్ మాజీ చైర్మెన్ మేకల శివా రెడ్డి ,ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు అకుల మహేందర్, అన్య బాలకృష్ణ, బాషపల్లీ నిరంజన్ చారి, సుక్క కిరణ్, ఏమాండ్ల రామ్ రెడ్డి, అల్వాల్ నాగరాజ్ ముదిరాజ్ రాజు లింగాయత్ మస్తాన్ భాయ్, శ్రీనివాస్ చారి, కడిగే శేఖర్ రావుల నవీన్ గౌడ్, బాబు సతీష్ చారి సల్ల రాజీ రెడ్డి, కాయల చందు, సిద్దయ్య, రోషయ్య, నాగేందర్ రెడ్డి కెసిఆర్, మేడిపల్లి, నవీన్ చారి సుధాకర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ రావునగర్ లో

## జీఎన్ 4 ఫిట్ నేస్ జిమ్ ప్రారంభం

కాప్రా(ప్రశ్న న్యూస్) శారీరక దృఢత్వానికి వ్యాయామశాలలు ఎంతగానో దోహదపడుతాయని ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన జీఎన్ 4 ఫిట్ నేస్ జిమ్ ను ప్రారంభించారు. నేటి యాంత్రీక జీవనంలో ఫిట్ నెస్ పట్ల ప్రజలు ఆసక్తి చూపుతున్నారనీ దీంతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తోందన్నారు. నిత్యం వ్యాయమం చేయడం వల్ల మంచి ప్రయోజనాలను పొందవచ్చున్నారు. యువత ఫిట్ నెస్ పట్ల ఎక్కువ మక్కువ చూపుతున్నారనీ వీరికి అనుగుణంగానే జిమ్ లు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. జిమ్ లను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కుషాయిగూడ డీఐ సాయిప్రకాష్ గౌడ్ , జిమ్ నిర్వహకులు షేక్ బాషా, లతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ కే వై టీం ఆధ్వర్యంలో ఉచిత గొడుగుల పంపిణీ

**- సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం**

**- రాష్ట్ర బిజేపి కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)అతిగా కురుస్తున్న వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకొని ఈరోజు ఆర్ కే వై టీం సభ్యులు రాష్ట్ర బిజేపి కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ సమక్షంలో ఈరోజు మదినగూడ లో ఉచితంగా గొడుగుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీం సభ్యులు మాట్లాడుతూ మా నాయకులు రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు నిరుపేదలైన వారికి ఉచితంగా గొడుగులు పంపిణీ కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం నియోజకవర్గంలో ఫుట్ పాత్ మీద, గుడిసెలో నివసిస్తున్న వారికి ఆర్ కే వై టీం తరఫున మౌలిక అవసరాలు తీర్చడంలో మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాల బారి నుండి కాపాడుకోవడానికి గొడుగుల పంపిణీ కార్యక్రమం చేపట్టిన సభ్యులను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ కే వై టీం సభ్యులు గుండె గణేష్ ముదిరాజ్, జాజెరావు శ్రీనివాస్, జాజేరావు రాము, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, నరేష్ నాయకులు బోయినపల్లి వినోద్ రావు, ఎల్లేష్, యాదగిరి ముదిరాజ్, అశోక్ గౌడ్, రాజేష్ గౌడ్, రమేష్, సత్యనారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.

## వివేకానందనగర్ లో అంగరంగ వైభోగంగా

## బోనాలు ఉత్సవాలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్**

శేరిలింగంపల్లి ( ప్రశ్న న్యూస్) వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీలో బోనాల పండుగ భాగంగా మల్లేష్ మరమల్ల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో జరిగిన బోనాల పండుగలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ .ఉత్సవ కమిటీ వారు డప్పులతో, వాయిద్యాలతో ఊరేగింపుగా అమ్మవారి దేవాలయంకు తీసుకువెళ్లి పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. తర్వాత బండి రమేష్ ను ఘనంగా శాలువతో సత్కరించారు వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని పార్టీ నాయకులు మల్లేష్, సిల్వర్ మనీష్ , శ్రీనివాస్ ముదిరాజ్, గిరి, శెట్టి , డి కృష్ణ టెంపుల్ కమిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్ తో పాటు పార్టీ నాయకులు గంగారం సంగారెడ్డి, నర్సింగరావు, రవీందర్ రావు, సలీం భాయ్, అంజద్ అమ్ము, మున్ అఫ్ ఖాన్, షరీఫ్, సత్తయ్య, ఎండి గౌస్ బిఆర్ యువసేన తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం లో అలరించిన భరతనాట్య ప్రదర్శన

శేరిలింగంపల్లి ( ప్రశ్న న్యూస్ ) మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఎస్వి జి కళావర్షిణి డాన్స్ ఇన్టిట్యూట్ , కొండాపూర్ గురువర్యులు సంధ్య రాణి తన శిష్య బృందం చే కర్ణాటక గాత్ర కచేరి, భరతనాట్యం మరియు కూచిపూడి ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. గాత్ర కచేరిలో గజాననయుతం, ముద్దుగారేయశోద, స్మరవారం, కొండలలో నెలకొన్న, మాధవ కేశవ, వేడుకొందామా సంకీర్తనలు ఆలపించారు. మూషిక వాహన, పుష్పాంజలి, దశావతారం, పంచభూత రూప శివ స్తోత్రం అంశాలను భరతనాట్య నృత్య రీతిలో ప్రదర్శించారు. వినాయక కౌతుకం, మామవతు శ్రీ సరస్వతి, తిల్లాన అంశాలను కూచిపూడి నృత్య రీతిలో ప్రదర్శించారు. కళాకారులూ శ్రీమతి సంధ్య రాణి,కౌటిల్య, సాత్విక్, ప్రద్యుమ్న, నిత్య, హంసిని, త్రివేణి, మాన్విత, నిర్విఙ్ఞా,అనికా,వైనవిలక్ష్మి , ప్రిశ,అభిజ్ఞ, ప్రణవి,మణి పూర్ణిమ మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

## ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం

## విజయవంతం చేయాలి

ములుగు (ప్రశ్న న్యూస్ ) ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సన్నాహక సమావేశంలో ఎర్ల వెంకన్న ముదిరాజు మాట్లాడుతూ త్వరలో ములుగు జిల్లా కేంద్రంలో ముదిరాజ్ కుల ప్రజా ప్రతినిధులకు మత్స్య శాఖ సొసైటీ చైర్మన్లుడైరెక్టర్లు వ్యవసాయ సహకార సంఘాల ఛైర్మన్లుడైరెక్టర్లు గ్రామ పంచాయతీ సర్పంచ్లుఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు ఎంపిటిసిలుప్రభుత్వ ప్రభుత్వేతర ఉద్యోగులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు.వివిధ రంగాల్లో జాతి కోసం సేవలందిస్తున్న ముదిరాజ్ కులస్తులకు అతి తర్వలో ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ కులస్తులు పెద్దయెత్తున హాజరై విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ సొసైటీ చైర్మన్ సాధు రఘు ముదిరాజ్, సొసైటీ కన్వీనర్ కలాలి అనిల్ ముదిరాజ్, సర్పంచ్ మోర రాజయ్య ముదిరాజ్ ఉప సర్పంచ్ సాధు రాజు ముదిరాజ్ ముదిరాజ్ యువ చైతన్య వేదిక జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్ ముదిరాజ్, వార్డు మెంబర్ కుక్కల నాగరాజు ముదిరాజ్ మెట్టు సురేష్ ముదిరాజ్ రెడ్డి రంజిత్ ముదిరాజ్ కుక్కల కుమార్ ముదిరాజ్ మారబోయిన రవీందర్ ముదిరాజ్, కొండవేని శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి తీరాన్ని పరిశీలించిన

## జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని మున్సిపల్ పరిధిలో బారీ వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉన్నామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. మంథని గోదావరినది పరిస్థితిని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గోదావరినదికి వరద ఉధృతి తగ్గు ముఖం పట్టిందని, ఆందోళన చెందవద్దన్నారు. బారీ వర్షాలు వరదల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తోందని, నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంలో గోదావరినదికి వచ్చే వరదను పర్యవేక్షిస్తూ ప్రభుత్వానికి సమాచారం అందిస్తున్నారని ఆయన అన్నారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

## గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన

## బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు

### చల్లా నారాయణ రెడ్డి

పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) స్థానిక పెద్దపెల్లి జిల్లా మంత్రి నియోజకవర్గం లోని పంకెన గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మోతె కిష్టయ్య రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి శస్త్ర చికిత్స జరిగి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి నివాసానికి వెళ్లి, పరామర్శించి, వారు త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పి, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. పంకెన గ్రామానికి చెందిన కాల్వపల్లి బుచ్చమ్మ-పోషయ్య గారి ఇల్లు అకాల వర్షాల కారణంగా ఇల్లు కూలీపోయిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి, వారి ఇల్లుని పరిశీలించి, వారు ధైర్యంగా ఉండాలని చెప్పి, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కిందా వారికి ఇల్లు మంజూరు అయ్యేల చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చి, ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.వారి వెంట గ్రామ మాజీ సర్పంచ్ సుధాకర్,మాజీ సర్పంచ్ రాజయ్య, మధుసూదన్ రావు, బ్రాహ్మణపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రవి, బీ ఆర్ ఎస్ పార్టీ కాటారం ఉపాధ్యక్షులు బాపు రెడ్డి,పంతంగి రాజయ్య,జయంత్, రాజగట్టు, రాజయ్య, రంజిత్,తడకల మురళి, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, మల్లా రెడ్డి,బొడ్డు ఆశయ్య,రమేష్, పులి గౌతమ్, బోడ తిరుపతి,రాజకుమార్, సాయి రెడ్డి, మల్లేష్ యాదవ్, గోగుల రాజేష్, వేణు, రాజేశమ్ రెడ్డి,కొండా రాము, శ్రీనివాస్, రాజు నాయక్ తదితరులు ఉన్నారు.

## వరి నారుతో కేటీఆర్ కి పుట్టినరోజు శభాకాంక్షలు

**కల్వకుంట్ల రామన్నకి అభిమానంతో వినూత్నంగా ముందస్తు**

**పుట్టిన రోజు శభాకాంక్షలు తెలియ జేసిన**

**పాలకుర్తి జెడ్.పి.టి.సి కందుల సంధ్యారాణి**

HAPPY BIRTHDAY
TO
KTR

పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) రామగుండం నియోజక వర్గం లింగాపూర్ గ్రామంలో ఇండ్ల నరేష్-స్వప్న గార్ల పొలంలో కేటీఆర్ పై ఉన్న అభిమానాన్ని కందుల సంధ్యారాణి , రైతులతో కలిసి వినూత్నంగా తెలియజేశారు. ఇటీవల రైతు బందు , రైతుబీమా పథకాలతో కాళేశ్వరం లాంటి మహా ప్రాజెక్ట్ నిరంతరం ఉచిత కరంటుతో రైతుల కష్టాలు తీర్చిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ పురపలక శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారరామారావు జన్మదినం పురస్కారించుకొని వినూత్న తరహాలో శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ ఫలితాల వల్లనే రైతులు ఆనందంగా ఉన్నారని తెలియజేస్తూ కందుల సంధ్యారాణి ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రైతులు వరినాట్లతో హ్యాపీ బర్త్డే కేటీఆర్ అనీ అక్షరాలు వరినాట్లు నాటి ముందస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ రైతులు సుఖసంతోషాలతో ఉంటున్నరంటే బిఆర్ఎస్ పార్టీ కేసిఆర్ పాలన అన్నారు తండ్రి కి తగ్గ తనయుడిగా పాలనలో, ప్రజాసేవలో ముందుకు వెళ్తున్న కేటీఆర్ రైతుల, ప్రజా దీవెనలు అందుకుంటూ ముందుకు వెళ్తున్నాడు అని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు కేటీఆర్ అందుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సరోజ శారధ భాగ్య శ్యామల అమీన విజ్జక్క, రమ ,లచ్చుమ్మ, సత్తమ్మ సరోజన, సునీత ,హరీష్ ,ప్రశాంత్, బబ్లు తదితరులు పాల్గోన్నారు.

## మాధకద్రవ్యాలు తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

POPPY STRAW POWDER
SOT
LB NAGAR ZONE RACHAKONDA
CHAITANYAPURI POLICE STATION
POPPY STRA

ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) అక్రమంగా రాజస్థాన్ నుంచి హైదరాబాద్ కు మాధకద్రవ్యాలను తరలిస్తున్న రమేష్ కుమార్ (నిందితుడు) అనే వ్యక్తిని ఎల్బీనగర్ ఎస్ఓటి, చైతన్యపురి పోలీసులు అరెస్టు చేశారు.రాచకొండ సి.పి డిఎస్ చౌహాన్ పర్యవేక్షణలో బి సాయి శ్రీ ఎల్బీనగర్ జోన్ డి.సి.పి, ఆధ్వర్యంలో మీడియా సమావేశంలో వివరాలు తెలియజేశారు.నిందితుడు పదేళ్ల క్రితం హైదరాబాద్‌కు వలస వచ్చి నాగోల్, చైతన్యపురిలో రాహుల్ స్టీల్ రైలింగ్ వర్క్స్ పేరుతో స్టీల్ రైలింగ్ వ్యాపారం చేస్తున్నాడు.

ఆర్థిక ఇబ్బందుల కారణంగా నార్కోటిక్ డ్రగ్స్ అమ్మడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో నిషిద్ధ పదార్థాలతో వ్యాపారం నిర్వహిస్తున్నాడు. నిందితుడి నుంచి నిషిద్ధ నార్కోటిక్ పదార్థం (గసగసాల మందు(2.2) కేజీలు, మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్‌లు, మిక్సర్ గ్రైండర్ స్వాధీనం చేసుకున్నారు.

## సంపాదకీయం

# బతుకు పండుగ

లోకంలో దుఃఖం మాత్రమే ఉందా? లేదు, సంతోషం కూడా ఉంది. శత్రుత్వపు చేదు మాత్రమే ఉందా? లేదు, ఆపదలో ఆదుకునే స్నేహమాధుర్యమూ ఉంది. సమరమే కాదు, శాంతీబీ సంఘర్షణే కాదు, సామరస్యమూబీ భయబీభత్సాలే కాదుబీ కరుణారౌద్రాలూ ఉన్నాయి. ఒక్కోసారి ప్రళయ తాండవంతో భయపెట్టే ప్రకృతిలోనే, సేదదీర్చే అందాలూ, ఆహ్లాదాలూ ఉన్నాయి.

కానీ ఎంత సేపూ పెద్ద పెద్ద కష్టాలనే ఊహించుకుంటూ చిన్న చిన్న సంతోషాలను విస్మరిస్తాం. జీవితాన్ని ముళ్ళకంపగా భావించుకుంటూ పక్కనే ఉన్న మల్లెపొదల గుబాళింపును గమనించలేకపోతాం. జీవించడం కోసం చేసే ప్రయత్నంలో మనసారా జీవించడాన్ని మరచిపోతాం.

మన పక్కనే ఉన్న మంచినీ, మానవత్వాన్నీ గుర్తించడంలో ఎలా విఫలమవుతామో ఒక చక్కని కథలో రావిశాస్త్రి చిత్రిస్తాడు. ఆ కథలో ఇద్దరు మిత్రులుంటారు. ఒకతను ఎప్పుడూ ఏదో కష్టంలో చిక్కుకుని కుంగిపోతూ ఉంటాడుబీ నిరాశానిస్పృహలకు ప్రతిరూపంగా మారి జీవితంపై విరక్తుడ వుతుంటాడు. రెండో వ్యక్తి ప్రతిసారీ అతనికి చేయందించి సమస్య నుంచి గట్టెక్కిస్తూ ఉంటాడు.

అలా అతను తేరుకున్న ఓ రోజున తన ఖర్చుతో సినిమాకు తీసుకెడతాడు. ఆ సినిమాలోని ప్రతి నాయకుడు నాయికానాయకులను పెడుతున్న ముప్పుతిప్పలు చూసి, లోకంలో ఎక్కడా మంచి తనం, మానవత్వమే లేవంటూ అతను భారంగా నిట్టూర్చుతాడు. పక్కనే ఉన్న మిత్రుడు అతని వైపు ఒకసారి వింతగా చూసి మనసులోనే నవ్వుకుంటాడు.

ఇప్పుడు కొంత మారి ఉండచ్చు కానీ, నిన్నమొన్నటివరకు పెళ్లి అనగానే కట్నాలు, కయ్యాలు, అలకలు, మాటపట్టింపులు, మనస్పర్థలే గుర్తుకొచ్చేవి. గుండె బరువెక్కించే ఇలాంటి అలవాటు పడిన చిత్రణకు భిన్నంగా అడుగడుగునా ఆహ్లాదం నింపేలా ఎవరైనా పెళ్లి కథను నడిపిస్తే అది మండువేసవిలో హఠాత్తుగా వీచిన మలయానిలంలా అలరిస్తుంది. 'వసుంధర' రాసిన 'పెళ్ళిచేసి చూడు' అనే నవల అలాంటి ఓ అరుదైన ఆశ్చర్యం. అందులో ముగ్గురు అన్నదమ్ములు, వారి భార్యలు ఆడబడుచు పెళ్లిని తలకెత్తుకుంటారు.

అన్ని విషయాలూ కలసి చర్చించుకుంటారు, సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటారు, సమానంగా బరువు బాధ్యతలు పంచుకుంటారు, సంఘ టితంగా అడుగులు వేస్తారు. మగపెళ్ళివారి నుంచి సాధారణంగా ఎదురయ్యే సమస్యలే వస్తాయి. జయప్రదంగా పెళ్లి చేయడం ఒక్కటే లక్ష్యంగా వాటిని తెలివిగా, ఓర్పుగా పరిష్కరించుకుంటారు. ఎలాంటి క్లిష్టపరిస్థితిలోనూ ఆందోళనకు లోనుకారుబీ ఒకరిపై ఒకరు లోక్తులు విసురుకుంటూ, ఒకరి నొకరు ఆటపట్టించుకుంటూ పరిసరాలను సంతోషభరితం చేసుకుంటారు. కల్యాణాన్నే కాదు, కల్యాణం చేయించిన తీరునూ కమనీయం చేస్తారు.

# ఈ 8 వినాయక మందిరాలను దర్శిస్తే ఎంతటి కష్టాలైనా తొలగిపోవాల్సిందే

మహారాష్ట్రలో పుణె, అహ్మద్‌నగర్, రాయ్‌గఢ్ జిల్లాల్లో స్వయంభువులుగా పేర్కొనే ఎనిమిది వినాయక మందిరాలు ఉన్నాయి. మయూరేశ్వర్ మొదలుకొని మహాగణపతి వరకు వరుసగా ఈ ఎనిమిది మందిరాలను దర్శించుకోవడం ఆనవాయితీ. మహాగణపతి ఆలయం తర్వాత మళ్లీ మోరేశ్వర్‌ను దర్శించుకోవడంతో అష్ట వినాయక పరిక్రమ పూర్తవుతుంది. ఇలా చేస్తే అష్ట వినాయకుల అనుగ్రహంతో అష్టకష్టాలూ తొలగిపోయి, సకల శుభాలనూ పొందుతారనేది భక్తుల విశ్వాసం.

### మోరేశ్వరుడు

పుణె నుంచి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న మోర్‌గావ్‌లో కొలువుదీరిన గణపతి మోరేశ్వర్ లేదా మయూరేశ్వర్. ఈ పట్టణం ఒకప్పుడు నెమళ్ల (మయూరాలు)కు ప్రసిద్ధిచెందిందని, అందుకే మోర్‌గావ్ అనే పేరు వచ్చిందని అంటారు. అంతేకాకుండా, సాధారణంగా నెమలి కుమారస్వామి వాహనం. ఇక్కడ మాత్రం ఆయన అన్న గణపతి నెమలి వాహనుడై కొలువుదీరడం విశేషం. సింధువు అనే రాక్షసుణ్ని సంహరించడానికి గణపతి మయూరేశ్వరుడిగా అవతరించాడని కథ ప్రచారంలో ఉంది.

### సిద్ధివినాయకుడు

ఈ ఆలయం అహ్మద్‌నగర్ జిల్లాలోని సిద్ధటేక్‌లో ఉంది. ఎనిమిది వినాయక మందిరాల్లో ఏడింటిలో వినాయకుడి తొండం ఎడమ వైపు తిరిగి ఉండగా, ఒక్క సిద్ధటేక్‌లో మాత్రం కుడివైపు తిరిగి

ఉంటుంది. పేరులో ఉన్నట్లుగానే ఇక్కడి వినాయకుడు భక్తుల కోరికలను తీర్చే కామధేనువు.

### బల్లాలేశ్వరుడు

ఈ మందిరం రాయ్‌గఢ్ జిల్లా పాలి గ్రామంలో ఉంది. తన భక్తితో వినాయకుడిని మెప్పించిన బల్లాలుడు అనే యువకుడి పేరుమీద ఇక్కడి స్వామికి, 'బల్లాలేశ్వర్' అనే పేరు నిలిచిపోయింది. తమ కోరికలు నెరవేరడానికి అకుంఠిత భక్తితో భక్తులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారు.

### వరద వినాయకుడు

పుణెకు దగ్గర్లో ఉన్న మహడ్ గ్రామంలో కొలువుదీరిన మూర్తి వరద వినాయకుడు. పేరులో ఉన్నట్లుగానే ఇక్కడి స్వామి తన దగ్గరికి వచ్చే భక్తులకు విజయాలను ప్రసాదిస్తాడు. ఇక్కడ ఆలయంలో నందాదీపంగా పిలిచే ఒక నూనె దీపం 1892 నుంచి అఖండంగా వెలుగుతూ ఉందని విశ్వసిస్తారు.

### చింతామణి గణపతి

ఈ ఆలయం పుణె నుంచి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో

ఉంటుంది. ఓసారి కపిల మహర్షి కోసం గణపతి గుణాసురుడితో పోరాడాల్సి వస్తుంది. భీకరమైన యుద్ధం తర్వాత చింతామణి సాయంతో అందులో వినాయకుడు గెలుస్తాడు. అందుకే చింతామణి గణపతి అనే పేరు స్థిరపడిపోయింది. ఇక్కడి స్వామిని మనస్ఫూర్తిగా ఆరాధిస్తే కోరిన కోరికలు తీరుతాయని నమ్ముతారు.

### గిరిజాత్మజుడు

పుణె సమీపంలోని లేన్యాద్రి గుహల్లో కొలువుదీరిన గణపతే గిరిజాత్మజుడు. గిరిజాదేవి పార్వతి కొడుకు కోసం ఇక్కడ తపస్సు చేసిందని ఐతిహ్యం. అందుకే ఇక్కడి స్వామికి గిరిజాత్మజుడు అనే

పేరు వచ్చింది. మిగిలిన మూర్తులకు భిన్నంగా, గుహ కుడ్యానికి మలచిన రూపాన్ని కలిగి ఉంటాడు ఇక్కడి స్వామి. 18 గుహల సముదాయంలో 7వ గుహలో గిరిజాత్మజుడు కొలువై ఉన్నాడు.

### విఘ్నహరేశ్వరుడు

పుణె నాసిక్ మార్గంలో ఓజార్ పట్టణంలో వెలసిన దేవుడు విఘ్నహరుడు. విఘ్నాసురుడు అందరికీ విఘ్నాలు కలిగించేవాడు. అయితే గణపతి చేతిలో ఓడిపోవడంతో విఘ్నాసురుడు క్షమించమని స్వామి కాళ్లమీద పడతాడు. తన పేరు గణపతితో కలిసి ఉండాలని వరం కోరుకుంటాడు. అలా ఇక్కడి దేవుడికి విఘ్నహరేశ్వరుడు అనే పేరు నిలిచిపోయింది. చేపట్టిన పనుల్లో ఆటంకాలు తొలగిపోవాలనుకునే వాళ్లు

విఘ్నహరుణ్ని పూజిస్తారు.

### మహాగణపతి

పుణెకు 50 కిలోమీటర్ల దూరంలో రంజన్‌గావ్‌లో కొలువుదీరాడు. ఇక్కడి దేవుడిని మహాగణపతి రూపంలో కొలుస్తారు. త్రిపురాసుర సంహారానికి ముందు పరమేశ్వరుడు తనకు విఘ్నాలు కలగకుండా ఉండటానికి ఇక్కడే తన కొడుకైన గణపతిని ప్రార్థించాడని స్థల పురాణం.

# వేడి నీటి స్నానంతో ఇన్ని ప్రయోజనాలా?

వేడి నీటితో స్నానం చేయడం ఆరోగ్యానికి మంచిదా.. కాదా అని ఆలోచిస్తున్నారా? స్టడీలో తేలిన ఈ విషయాలు తెలిస్తే తప్పకుండా ఆశ్చర్యపోతారు. చాలామందిలో ఓ గందరగోళం ఉంటుంది. వేడి నీళ్ల స్నానం మంచిదా? చన్నీళ్ల? అనే సందేహం ఉంది. అయిదే, దీనిపై పరిశోధకులు కొన్ని ఆసక్తికర విషయాలు తెలిపారు. వేడినీటితో స్నానం చేయడం వల్ల శరీరానికి కొంతమేర వ్యాయామం చేసిన ఫలితం కలుగుతుందని పేర్కొన్నారు. వ్యాయామం చేయడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది. వేడినీటి స్నానం చేయడం వల్ల కూడా శరీరంలో అలాంటి ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు. అధ్యయంలో భాగంగా పరిశోధకులు 2,300 మంది మధ్య వయసు వ్యక్తులను 20 ఏళు గమనించారు. వారిలో వారానికి ఒకసారి ఆవిరి లేదా వేడి స్నానం చేసినవారిలో 20 ఏళ్ల కాలంలో సగం మంది మృతి చెందినట్లు తెలుసుకున్నారు. వారంలో రెండు నుంచి మూడుసార్లు ఆవిరి స్నానం చేసినవారిలో 38 శాతం మంది చనిపోయారు. నిత్యం వేడి స్నానం చేసే వారిలో గుండెపోటు, ఇతరాత్ర గుండె సమస్యల ముప్పు తగ్గుతున్నట్లు తెలుసుకున్నారు. వేడి నీటి స్నానం వల్ల రక్త సరఫరా పెరగడం, రక్తపోటు తగ్గడం వంటివి జరుగుతున్నాయని, అందువల్లే గుండె సమస్యలు తగ్గాయని తెలిపారు. వేడి నీటి స్నానం గురించి ఫాల్కనర్ మరో పరిశోధన నిర్వహించారు. ఇందులో పాల్గొన్న అభ్యర్థుల్లో రక్తంలో చక్కెర స్థాయిలు, శరీరంలోని అంతర్భాగాల్లో ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఏర్పాట్లు చేశారు. అధ్యయనం మొదటి దశలో అభ్యర్థులు 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉన్న వేడి నీటిలో కొలనులో గంట సేపు స్నానం చేశారు. రెండో దశలో వీరందరితో గంటపాటు సైకిల్ తొక్కించారు. ఈ రెండు దశల్లో వారి శరీరాల్లో కలిగిన మార్పులను గమనించారు. వేడినీటి స్నానం చేసినవారిలో 140 క్యాలరీలు కరిగినట్లు గుర్తించారు. గంట సేపు సైకిల్ తొక్కినవారిలో సుమారు 630 క్యాలరీలు కరిగినట్లు తెలుసుకున్నారు. సైకిలింగ్‌తో పోల్చితే వేడి నీటి స్నానం వల్ల కరిగిన క్యాలరీలు తక్కువే కావచ్చు. కానీ, కేవలం స్నానంతోనే 100 పైగా క్యాలరీ తగ్గడం నిజంగా ఆశ్చర్యకరమే కదూ.

# అనారోగ్య బాధితులను పరామర్శించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్

మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని మున్సిపల్ 11 వార్డు 12 వార్డు పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న గుండా పురుషోత్తం, చిరంజీ జగన్నాథం లను పెద్దపెల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదివారం వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించారు. ఆయనతో పాటు మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, ఎంపీపీ కొండ శంకర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, ఎంపీటీసీ ప్రసాద్ రావు మాజీ వైస్ ఎంపీపీ గుడిసె ఘట్టయ్య, మంథని మండల అధ్యక్షుడు ఏగోళం శంకర్ గౌడ్, మంథని మున్సిపల్ యూత్ అధ్యక్షుడు కొట్టే రమేష్, బిఆర్ఎస్ నాయకులు వేముల సమ్మయ్య గౌడ్, గుండ పాపారావు, కేకే రెడ్డి తదితరులు ఉన్నారు.

# మణిపూర్ ప్రజలకు సంఘీభావంగా కొవ్వత్తుల ప్రదర్శన

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మణిపూర్ ప్రజలకు సంఘీభావంగా చందానగర్ పీజేఆర్ స్టేడియం వద్ద సిపిఐ, సిపిఐఎం ల ఆధ్వర్యం లో కొవ్వుతుల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ,సీపీఐఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శులు రామకృష్ణ, శోభన్ లు మాట్లాడుతూ మణిపూర్ దారుణాలను తీవ్రంగా ఖండించారు.గత 3 నుంచి 4 నెలలుగా మణిపూర్ లో తీవ్రంగా హింసాత్మక సంఘటనలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వము సరిగ్గా స్పందించటం లేదన్నారు. సభ్య సమాజం సిగ్గపడేలా మహిళల పై ఘోరాలు జరుగుతున్నా మోదీ ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్లు వ్యాహహరిస్తున్నదని అన్నారు.ప్రపంచం నాయకుడు అని ప్రచారం చేసుకుంటూ స్వంత ప్రజల్ని గాలికి వదిలేశారు అని అన్నారు.అమాయక గిరిజన ప్రజలపై దాడులు ఆపాలని దోషులను ఖటి నంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇప్పటి కైన ప్రజల్ని కులాలు తెగలు మతాలు గా విభజించి పాలించటం ఆపాలన్నారు..ఈ ప్రదర్శన లో సీపీఎం, సీపీఐఎం నాయకులు చెందుయాదవ్, శ్రీనివాస్, మాణిక్యం, కృష్ణ, నాగరాజు, నాయుడు, శ్రీనివాస్,శంకర్ తదతరులు పాల్గోన్నారు

# త్వరలో బీజేపిలోకి వలసల వెల్లవ

- శ్రావణ మాసంలో బీజేపిలోకి భారీ వలసలు
- ప్రత్యర్థులకు చెక్ పెట్టే విధంగా మూడు దశల్లో చేరికలు.
- వలసలపై దృష్టి సారించిన రాష్ట్ర బీజేపి చీఫ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో రాజకీయ తుఫాన్ హెచ్చరిక. ఈ తుఫాన్ ఏం తీరం వైపు వెళ్తోందో, ఎవర్ని అతలాకుతలం చేయబోతోందో అనేది ఇప్పుడు రసవత్తరంగా మారింది. రాష్ట్ర రాజకీయాల్లో అతి త్వరలో చాలా కీలక పరిణామాలు చోటు చేసుకో బోతున్నాయి.ఈ క్రమం లోనే బీజేపి లోకి భారీగా చేరికలు ఉండబోతున్నాయని విశ్వాసనీయ సమాచారం. దీనికి సంబంధించిన తెలంగాణలో రాజకీయ వలసలపై త్వరలో బీజేపి లోకి 25 మంది మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్లు రానున్నారని, శ్రావణ మాసంలో చేరికలకు రంగం సిద్ధం అయినట్లు సమాచారం. ఈ ఆపరేషన్ ఆకర్ష్‌లో మాజీ ముఖ్యమంత్రిదే ప్రధాన పాత్ర.

## మూడు దశల్లో చేరికలు..

ప్రత్యర్థులకు చెక్ పెట్టే వ్యూహాలలో భాగంగా కొందరు సిట్టింగ్‌లు బీజేపీవైపు చూస్తున్నారని లీకులు వస్తున్నాయి. దీనిలో భాగంగా కాంగ్రెస్, బీఅర్ఎస్ అసంతృప్తులు బీజేపి లోని ఓ ముఖ్యనేతతో సంప్రదింపులు జరుపుచున్నరని విశ్వాసనీయ సమాచారం.

అయితే ఇంతకీ ఆ 25 మంది కాంగ్రెస్ వాళ్లా లేక బీఅర్ఎస్ వాళ్లా, వాళ్లకు బీజేపి అధిష్టానం ఇచ్చిన హామీ లేంటో తెలియాల్సి ఉంది. ఇప్పటికే తాము పార్టీ మారతామనే సంకేతాలు ఆయా పార్టీల హైకమాండ్‌కి ఇచ్చారని, అతి త్వరలో ఈ వివరాలన్నీ బయటకు రాబోతున్నాయని సమాచారం. ఒకటి, రెండు చోట్ల ఎమ్మెల్యేలు కూడా పార్టీ మారే ఆలోచనలో ఉన్నారనే సూచనలు ఉన్నాయి. పార్టీ మారబోతున్న నేతలు టికెట్‌పై హామీ ఇచ్చాకే కండువా మార్చబోతున్నారు. ఈ వీరిలో కొందరు ముఖ్య నేతలు ఉన్నట్టు తెలుస్తోంది.

అయితే, యాక్షన్ ప్లాన్‌పై సునీల్ బన్సల్‌కు ముఖ్యనేతల సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. వంద రోజుల ప్రణాళికతో దూకుడు పెంచబోతున్న బీజేపీ బీఆర్ఎస్‌కు ప్రత్యమ్నాయం తామేననేలా స్పీడు పెంచింది. దీనిలో భాగంగా బీజేపీ లోకి భారీగా వలసలు ఉంటాయని కీలక నేతలు ధీమా వ్యక్తంచేస్తుండటం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. పార్టీలో కొత్తగా చేరిన ఈటల రాజేందర్, రఘునందన్ రావు, జితేందర్ రెడ్డి వంటి నాయకులు రాష్ట్ర నాయకత్వంపై తిరుగుబాటు జండా ఎగురవేశారు. కొత్తగా వచ్చిన నాయకులన సంతృప్తి పరచడానికే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తప్పించి కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించినట్లు వార్తలు వచ్చాయి.

## వలసలపై దృష్టి సారించిన రాష్ట్ర బీజేపి చీఫ్..

బీజేపీలోకి చేరికలపై ఆ పార్టీ రాష్ట్ర చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టి సారించారు. ఇప్పటికే పలువురు నేతలు కిషన్ రెడ్డితో భేటీ కాగా తాజాగా ఆకుల రాజేందర్, మాగం గంగారెడ్డి సహా పలువురు నేతలతో ఆయన చర్చలు జరిపారు. పార్టీ బలహీనంగా ఉన్న నియోజక వర్గాలపై కిషన్ రెడ్డి దృష్టి పెట్టారని, ఆగస్టు నుంచి పార్టీలోకి చేరికలు ఉంటాయని నేతలు చెబుతున్నారు.

# అంబులెన్స్ దోపిడిని నియంత్రించలేని అధికారులు ఎందుకు.?

- అంతులేని అంబులెన్స్ డ్రైవర్ల ఆగడాలు
- మానవతాన్ని మరిచి రాబందుల్లా పిక్కు తింటున్న వైనం.
- నిద్రావస్థలో అధికారులు

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) గూడూరులో** రెచ్చిపోయిన ప్రైవేటు అంబులెన్స్ మాఫియామనిషి మృతదేహంపై కాసులు ఏరుకొనేందుకు ఎంతకైనా తెగిస్తున్నారు. మానవత్వాన్ని మరిచిపోయి మరీ బరితెగించి మరి రెచ్చిపోతున్నారు. జాలి, దయ, కరుణ చూపించాల్సిన ఆ సమయంలో రాబంధుల్లా పీల్చుకు తింటున్నారు.

గత కొంతకాలంగా గూడూరు ప్రభుత్వ వైద్యశాలలో ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్ల దోపిడికి అంతులేకుండా పోయింది. పలు సార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన్నప్పటికి ప్రయోజనం శూన్యంగా మారింది. దీంతో ప్రైవేటు వ్యక్తుల దోపిడి మరింత ఎక్కువైంది. అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే శవాన్ని అక్కడనుండి తరలించేందుకు వారు ఒప్పుకోరు. సరి కదా ఎవరైనా మరో వాహనాన్ని తీసుకెస్తే నానా రభస చేసి వారి పంతమే గెలిపించుకొంటారు. గూడూరు పట్టణంలోని ఇలాంటి మాఫియాలు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నా కట్టడిలో ప్రభుత్వ అధికారులువిఫలం చెందడాన్ని గూడూరు నియోజకవర్గ ప్రజలు తప్పుబడుతున్నారు.గూడూరు ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రైవేట్ అంబులెన్స్ మాఫియా రెచ్చిపోతోంది. ఆత్మీయులు చనిపోయి పుట్టెడు దు:ఖంలో కుటుంబ సభ్యులు ఉంటే మృతదేహాల తరలింపునకు నిర్దాక్షిణ్యంగా వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. శవాల మాటున కాసుల వేట కొనసాగిస్తున్నారు. గూడూరు లో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు మాఫియాగా ఏర్పడి మృతదేహాల తరలింపులో దగ్గరి దూరాలకు కూడా వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ అంబులెన్స్ మాఫియా ఆగడాలకు చెక్ పడడం లేదు. కొంతమంది హాస్పిటల్ సిబ్బంది సహకారంతో వీరు రెచ్చిపోతున్నారు అని విమర్శలు ఉన్నాయి. కొన్ని సందర్భాలలో ఉచిత అంబులెన్స్ లు చెడిపోవడం, అందుబాటులో లేకపోవడం వీరికి కలిసి వస్తోంది. మృతుల కుటుంబ సభ్యులు తప్పనిసరి పరిస్థితులలో వీరిని ఆశ్రయిస్తుండడంతో దగ్గరి దూరానికి కూడా వేలాది రూపాయలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. గూడూరు ప్రభుత్వ ఆస్పత్రుల బయట అంబులెన్స్ లు నిలిపి లోపల బేరసారాలు సాగిస్తున్నారు. మృతదేహాలను తీసుకెళ్లాలంటే మృతదేహాలబాధితులకు ఇక అక్కడి నుండి రోగులు, వారి సహాయకుల బాధలు మొదలౌతాయి. హాస్పిటల్ అంబులెన్స్ లు అందుబాటులో లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో వారు ప్రైవేట్ అంబులెన్స్ లను ఆశ్రయిస్తున్నారు.

దగ్గరి దూరాలకు కూడా వేలాది రూపాయలు ఇవ్వాలని ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు డిమాండ్ చేస్తుండగా వారు అడిగినంత ఇచ్చుకోక తప్పడం లేదు. ముఖ్యంగా గూడూరు నియోజకవర్గంనుండి వచ్చిన రోగులు, వారి సహాయకులను టార్గెట్ చేసి నిలువు దోపిడికి పాల్పడుతున్నారు. ఈ అంబులెన్స్ దోపిడీని అధికారులునిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.

# గున్నం సేవా ట్రస్ట్ పేదల పాలిట సంజీవని

- గున్నం సేవా ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు
- పేదల హృదయాల్లో చెరగని ముద్ర

**ఓజిలి (ప్రశ్న న్యూస్)** సంపాదనలో కొంత ఖర్చు చేసి పేదలకు సహాయపడాలన్నదే గున్నం సేవా ట్రస్ట్ లక్ష్యంగా ముందుకు సాగుతూ పేదల పాలిట సంజీవనగా మారుతుంది.లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని ఎంచుకొని గ్రామాల్లో పేదలకు గ్రామంలో మౌలిక వసతులైన వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు ,మంచినీరు , వాటర్ ప్లాంట్ లు,స్కూల్ పిల్లలకు బస్సు సౌకర్యం, త్రాగునీటి కోసం వాటర్ ప్లాంట్ లు, దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు.చిలమానుచేను, ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ కు దాదాపు 30 లక్షలు, ఆరిమేనిపాడు ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ కు దాదాపు 12 లక్షలు పేద విద్యార్థులు చదువుకొనుటకు లక్షలాది రూపాయలుఆర్థిక సాయం అందించి గున్నం సేవా ట్రస్ట్ సేవలు ఎల్లలు దాటుతున్నాయి. ఓజిలి మండలంలోని బట్ల కనుపూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గున్నం సేవా ట్రస్ట్ చైర్మన్ గున్నం రెడ్డి రాధారెడ్డి, గున్నంరెడ్డి మధుసూదన్ రెడ్డి దంపతులు సేవా కార్యక్రమాలను ట్రస్ట్ ద్వారా విస్తరిస్తూ పేద విద్యార్థులకు తన వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఉన్న ఊరు కన్నతల్లిగా భావించి ఇతర రాష్ట్రాలలో వ్యాపారిత్య స్థిరపడినప్పటికీ ఉన్న ఊరిపై మమకారంతో పేదలకు గున్నం సేవ ట్రస్ట్ ద్వారా ఏదో సేవ చేయాలని గున్నం సేవ ట్రస్ట్ ఏర్పాటు చేసి ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు తమ సమస్యలను తెలుపుకుంటే ఆ గ్రామంలో ప్రజలకి ఏ అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించి దేవాలయాలు కట్టించి, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, దానధర్మాలు చేస్తున్నారు. గున్నం సేవా ట్రస్ట్ ద్వారా సేవలను మంత్రులు ఎమ్మెల్యేలు ,ఉన్నతాధికారులు, గున్నం సేవ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడుతూ మున్ముందు ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకొని పేదలకు భరోసా ఇస్తూ ఆర్థిక సాయం కల్పిస్తూ, ఆపదలో మేమున్నామని తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. మండలంలో పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన వారిని ఆశ్రయిస్తే వెంటనే వారు స్పందిస్తూ వారికి ఆర్థిక సహాయం అందజేస్తూ పేద ప్రజల మన్నలు పొందుతున్నారు.పేదలకు సాయం చేయడం ,ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం గున్నం సేవా ట్రస్ట్ నైజం. కష్టం వచ్చిందంటే అంటే చాలు అక్కున చేర్చుకొని వారి సాధక బాధలు తెలుసుకొని వారికి ఆర్థిక సాయం అందించడం ఆ ట్రస్ట్ నైజం. కష్టాలలో పాలుపంచుకోవడం సేవాభావంతో ముందుకెళ్లి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ నిరంతరం ప్రజాసేవకే గున్నం సేవా ట్రస్ట్ అంకితం చేస్తున్న తన సంపాదనలో కొంత పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న సేవ మూర్తి గున్నం సేవా ట్రస్ట్ చైర్మన్ గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి.

సమాజంలో పేదరికం ఆకలి, చావులు, నిరుద్యోగం, ప్రజలను పట్టిపీడిస్తున్న సమస్యలు ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఆర్థిక సమస్యలు తిండి గింజలు లేని వారు ఎంతోమంది అభాగ్యులు ఆకలితో అలమటిస్తూ ఉంటారు .ఆపేదలను అక్కిన చేర్చుకుని పేదల పాలిట సంజీవనిల నిలుస్తుంది గున్నం సేవా ట్రస్ట్. కొన్ని వందల కుటుంబాలకు, పేద విద్యార్థులకు, ఆ ట్రస్టు సంజీవనిల ఉంది. ఎంతోమంది పేదలకు ఆర్థిక సహాయం చేస్తూ వారికి ఆకలి అన్నా వారికి అన్నం పెడుతూ అక్కున చేర్చుకుని ఆపదలో ఉన్న వారిని నేనున్నాను అంటూ చేయూతనందించి పేదల కష్టాలు గున్నం సేవా ట్రస్ట్ తీరుస్తుంది. ఆయన చేసిన సహాయం అంగు ఆర్భాటం లేకుండా తాను చేసిన సాయం పేదలు గుర్తుపెట్టుకుంటే చాలు అన్న ధోరణిలో ఎన్ని అడ్డంకులు ఎదురైన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ మండల ప్రజలకు పేదల పాలిట ఆపద్బాంధవుడిగా గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి విరాజల్లుతున్నారు. ఆపదలో ఉన్నాం.. ఆదుకోండి..! అని అభ్యర్థిస్తే సా యం చేసేవారు కొందరైతే కష్టాల్లో ఉన్నారని తెలిస్తే చా లు అలాంటి అభాగ్యులకు అండగా నిలుస్తూ కొండంత ధైర్యం నింపుతున్నారు.తనకు నేరుగా సమస్య విన్నవించినా.. లేదా సామాజిక మాధ్యమాల్లో ఆయన దృష్టికి వెళ్లినా తక్షణం స్పందిస్తూ భరోసా కల్పిస్తున్నారు. ఎక్కడి నుంచైనా ఆపదలో ఉన్న నిరుపేదలకు సాయం చేస్తున్నారు. నలుగురికి ఉపయోగపడే మంచిపని చేయాలని పరితపించే ఆయన ఎంతోమందికి ఆర్థిక సాయం అందించారు.ఆపద సమయాల్లో ఎంతో మందికి సాయమందిస్తూ, ఆపద్బాంధవుడవుతున్నారు విద్య, వైద్యం, ఆర్థిక,ఇలా సమస్య ఏదైనా తక్షణమే స్పందిస్తున్నారు.. ఓజిలి మండలం లో గున్నం సేవా ట్రస్ట్ ఎంతో మంది హృదయాల్లో చెదరని ముద్ర వేసుకుంది. నేను నా కుటుంబం బాగుంటే చాలు అనుకునే ఈ రోజులలో ఓ మంచి మనసుతో సమాజ సేవలో తరిస్తున్నారు. పెద్ద మనసు తో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నారు. పేద విద్యార్థులకు, వృద్ధులకు, మహిళలకు, మంచి మనసుతో సాయి మందిస్తూ నేటి సమాజానికి యువతకు ఆదర్శం గా నిలుస్తున్నారు.ఆయన చేసిన సేవా కార్యక్రమాలు కనీసం పత్రికల్లో కూడా రాయించుకోరు తాను చేసిన సహాయం పబ్లిసిటీ అవసరం లేదని పేదలు గుర్తుపెట్టుకుంటే చాలు వారు అభిప్రాయపడ్డారు.

## 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన

# చాక్లెట్లు, బచ్చలి కూర తిన్నారంటే!

ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బుల బారిన పడటం, కొందరు ఆకస్మాత్తుగా మృత్యువాత పడటాన్నీ చూస్తున్నాం, వింటున్నాం. గుండె ఆరోగ్యాన్ని పదికాలాలు పదిలంగా ఉంచుకోవాలంటే నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. కొన్నిరకాల ఆహారాలు గుండె జబ్బులు వచ్చే అవకాశాలను పెంచుతాయి. కానీ కొన్ని మాత్రం గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో, దానిని ఎందుకు, ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం.

**ఫైబర్ ఎక్కువగా ఉండాలి..** నిత్యం మనం తీసుకునే ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. దీంతో గుండె సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో వెల్లడైంది.ఫైబర్ హైబీపీని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. దీంతో హార్ట్ స్ట్రోక్స్ రాకుండా ఉంటాయి.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి.ఇవి ఉన్న ఆహారాన్ని నిత్యం తీసుకోవాలి.దీంతో శరీరంలో వాపులు తగ్గుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి కనుక వాటిని తరచూ తినడం వల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**వెజిటేరియన్లు ఎలా?** ఇక వెజిటేరియన్లు నట్స్, సీడ్స్ తినడం ద్వారా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి.బాదంపప్పు, వాల్‌నట్స్ వంటి వాటిని నిత్యం గుప్పెడు మోతాదులో తింటే గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.వీటిల్లో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయి.నట్స్‌ను తినడం వల్ల అధిక బరువు తగ్గుతారు.

**అధిక బరువు తగ్గించుకుంటేనే..** అధికంగా బరువు ఉండడం వల్ల కూడా గుండె వ్యాధులు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కనుక బరువును ఎప్పుడూ నియంత్రణలో ఉంచుకోవాలి. అధికంగా బరువు ఉన్నవారు బరువు తగ్గే ప్రయత్నం చేయాలి. దీనివల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**ప్రొటీన్ ఫుడ్ :** ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవటం మంచిది.చికెన్, ఫిష్ పప్పులు, ఫ్యాట్ తక్కువ ఉన్న పాలూ, పాల పదార్థాలూ, ఎగ్స్‌లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది.అదే విధంగా కూరగాయలూ, పండ్లలో విటమిన్స్, న్యూట్రియెంట్స్ లభిస్తాయి. వీటిలో కాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కూరగాయలూ, పండ్లూ వంటివి శాకాహారం లో ఉండే కొన్ని గుణాలు కార్డియో వాస్క్యులర్ డిసీజెస్ రాకుండా చేస్తాయి.

**కొలెస్ట్రాల్‌ను తగ్గించుకునేందుకు..** సాల్మన్ ఫిష్, ట్యూనా, హెర్రింగ్ లాంటి చేపలు గుండెకు ఆరోగ్యకరం. వీటిలో గుండె కొట్టుకోవడంలో తేడానీ, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్నీ, ట్రై గ్లిజరైడ్స్‌నూ తగ్గించే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో ఎక్కువుంటాయి. వారానికి కనీసం రెండు సార్లయినా ఈ చేపలు తింటే బెటరని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సిఫార్సు చేసింది. ఓట్ మీల్ తింటే మంచిది. పీచు పదార్థం ఉండే ఈ ఓట్ మీల్ ఒంట్లో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీర్ణకోశ మార్గంలో ఇది ఒక స్పాంజ్‌లా పనిచేసి, కొలెస్ట్రాల్‌ను నానిపోయేలా చేసి, రక్తంలో ఇంకిపోకుండా ఒంట్లో నుంచి తొలగిస్తుంది. హోల్ వీట్ బ్రెడ్ లాంటి తృణధాన్యాలతో చేసినవి తిన్నా మంచిదే.స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీల లాంటివి తింటే, ఆ పండ్లలో ఉండే ఫైటోన్యూట్రియెంట్స్, పీచుపదార్థాలు రక్తనాళాల్ని వెడల్పు చేసి, గుండె పోటు వచ్చే అవకాశాలు తగ్గిస్తాయని ఒక పరిశోధనలో వెల్లడైంది.

# రాజ్ ఠాక్రే కుమారుడ్ని ఆపినందుకు..

## టోల్ ప్లాజాను ధ్వంసం చేసిన ఎంఎన్ఎస్ కార్యకర్తలు

ముంబై: మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) చీఫ్ రాజ్ ఠాక్రే కుమారుడ్ని ఆపినందుకు ఒక టోల్ ప్లాజాను ఆ పార్టీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. రాజ్ ఠాక్రే కుమారుడు అమిత్ ఠాక్రే ప్రయాణించిన వాహనం, ఆయన కాన్వాయ్‌ను శనివారం రాత్రి సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై ఉన్న సిన్నార్ టోల్ ప్లాజా వద్ద అరగంటపాటు నిలిపివేశారు. ఐడీ కార్డులు చూపించాలని టోల్ గేట్ సిబ్బంది అడిగారు. దీంతో ఆగ్రహించిన ఎంఎన్ఎస్ కార్యకర్తలు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు.కాగా, ఈ సంఘటన నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజామున 2.30 గంటలకు ఎంఎన్ఎస్ కార్యకర్తలు మూడు కార్లలో ఆ టోల్ ప్లాజా వద్దకు చేరుకున్నారు. కర్రలు చేతబట్టి టోల్ గేట్‌ను ధ్వంసం చేశారు. అలాగే రాజ్ ఠాక్రే కుమారుడు అమిత్ ఠాక్రే కాన్వాయ్‌ను అడ్డుకున్న సిబ్బందితో క్షమాపణలు చెప్పించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మరోవైపు ఈ సంఘటనపై పోలీసులు ఇప్పటి వరకు స్పందించలేదు. తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. అయినప్పటికీ వైరల్ అయిన వీడియో క్లిప్ ఆధారంగా కేసు నమోదు చేసి చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

# హిమాయత్ సాగర్‌కు కొనసాగుతోన్న వరద..

## 2 గేట్లు ఎత్తివేత

హైదరాబాద్ : హైదరాబాద్ నగర శివార్లలో ఉన్న హిమాయత్ సాగర్‌కు వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. సాగర్‌కు 1000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నదని అధికారులు తెలిపారు. దీంతో ప్రాజెక్టు 2 గేట్లు ఎత్తి 1340 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. హిమాయత్ సాగర్ గరిష్టస్థాయి నీటిమట్టం 1763.50 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1762 అడుగులుగా ఉంది. ఉస్మాన్ సాగర్‌కు కూడా వరద కొనసాగుతోంది. హిమాయత్ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో మూసీ నదికి వరద పెరిగింది. దీంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ఇవాళ సెలవు దినం కావడంతో జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌ను చూసేందుకు పర్యాటకులు భారీగా తరలి వస్తున్నారు.

# బోరుబావిలో పడిన మూడేళ్ల బాలుడు..

## కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్..

## ప్రాణాలతోనే చిన్నోడు..

నలంద: పెద్దల నిర్లక్ష్యం పిల్లల పాలిట శాపంగా మారుతున్నది. సాగునీటి కోసం బోర్లు వేస్తున్న రైతులు నీళ్లు పడకపోతే వాటిని అలాగే ఓపెన్‌గా వదిలేస్తున్నారు. దాంతో అభంశుభం తెలియని చిన్నారులు ఆడుకుంటూ వాటిలో పడి ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా బీహార్లోని నలంద జిల్లా కులూ గ్రామంలో అలాంటి ఘటనే చోటుచేసుకుంది. శుభ్‌మన్ కుమార్ అనే మూడేళ్ల బాలుడు ఆడుకుంటూ వెళ్లి నిరుపయోగంగా ఉన్న 40 అడుగుల లోతు బోరుబావిలో పడిపోయాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బలగాలు వెంటనే అక్కడికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. బోరుబావిలోకి కెమెరాను పంపించి ఆ బాలుడు ప్రాణాలతోనే ఉన్నాడని గుర్తించారు. బాలుడు బోరుబావి అడుగున నీళ్లలో ఉన్న దృశ్యాలను కుటుంబసభ్యులకు చూపించారు. జేసీబీల సాయంతో బోరుబావికి సమాంతరంగా గుంత తీసి బాలుడిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. గ్రామానికి చెందిన ఓ రైతు సాగునీటి కోసం బోరు వేయించాడని, అయితే ఆ ప్రాంతంలో నీళ్లు రాకపోడంతో మరోచోట బోరుబావి తవ్వించాడని, ఆ తర్వాత నీళ్లు పడని బోరుబావిని నిర్లక్ష్యంగా వదిలేయడంతో బాలుడు ఆడుకుంటూ వెళ్లి అందులో పడిపోయాడని కులూ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ నళిన్ మౌర్య వెల్లడించారు.

# స్కూటర్‌పై వెళుతున్న తల్లీకొడుకుపై

## ఎద్దు దాడి..ఆపై ఏమైందంటే..!

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని గీతా కాలనీలో స్కూటర్‌పై వెళుతున్న తల్లీకొడుకుపై ఎద్దు దాడి చేసింది. ఈ దాడిలో బాధితులిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సమీప సీసీటీవీ కెమెరాల్లో రికార్డు కావడంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫుటేజ్‌లో స్కూటర్‌పై వెళుతున్న తల్లీకొడుకుపైకి దూసుకొచ్చిన ఎద్దు విచక్షణా రహితంగా వారిపై దాడి చేసింది. అటుగా వెళుతున్న పాదచారులు వారిని కాపాడేందుకు పరుగునవెళ్లడం ఈ వీడియోలో చూడొచ్చు. ఎద్దు దాడిలో తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ ఆస్పత్రికి తరలించారు. ఎద్దును తరిమేందుకు స్థానికులు ప్రయత్నించగా అసహనానికి లోనైన జంతువు వారిపైనా దాడి చేసేందుకు ప్రయత్నించింది.

# టమాటాలు తినకండి.. ధరలు అవే దిగివస్తాయి..

## యూపీ బీజేపీ మంత్రి ఉచిత సలహా

లక్నో: దేశవ్యాప్తంగా టమాటా ధరలు ఆకాన్నంటుతుండటంతో వాటిని కొనాలంటేనే సామాన్య ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇప్పటికీ టమాటాలు కిలో రూ.120కిపైనే ధర పలుకుతున్నాయి. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన బీజేపీ మంత్రి ప్రతిభా శుక్లా ప్రజలకు ఉచిత సలహా ఇచ్చారు. టమాటాలు తినకండి.. ధరలు వాటంతట అవే దిగివస్తాయని పేర్కొన్నారు. అలాగే ప్రజలు ఇంటి వద్దే టమాటా మొక్కలు పెంచుకోవాలని సూచించారు. టమాటాలకు బదులు నిమ్మకాయలు వాడాలని, టమాటాలు ఎవరూ తినకంటే ధరలు అవే దిగివస్తాయని చెప్పారు. ధరలు కట్టడికి చర్యలు తీసుకోకుండా, టమాటాలు తినకండి అంటూ మంత్రి చేసిన వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ధరలను నియంత్రించడం తమ చేతకాదని ప్రభుత్వం అంగీకరించిందని మంత్రి వ్యాఖ్యలతో తేలిపోయిందని ప్రతిపక్ష కాంగ్రెస్ ఎద్దేవా చేసింది. గతంలో ఉల్లిపాయల ధరలు పెరిగినప్పుడు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు తాజాగా వైరల్ అవుతున్నాయి. ధరల పెరుగుదలపై మంత్రి నిర్మలను మీడియా ప్రశ్నించగా.. తమ ఇంటిలో పెద్దగా ఉల్లిపాయలను ఉపయోగించమని మంత్రి సమాధానం ఇవ్వడం అప్పట్లో విమర్శల పాలయింది.

# భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు యత్నం..

## ఇద్దరు చైనా పౌరులు అరెస్ట్

పాట్నా: భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఇద్దరు చైనా పౌరులను పోలీసులు అరెస్ట్ చేశారు. సరైన పత్రాలు లేని వారిద్దరూ గూఢచర్యం కోసం దేశంలోకి అక్రమంగా ప్రవేశించి ఉంటారని ఇమిగ్రేషన్ అధికారులు అనుమానిస్తున్నారు. బీహార్‌లోని తూర్పు చంపారన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నేపాల్-భారత్ సరిహద్దు ప్రాంతమైన రక్సాల్ మీదుగా దేశంలోకి ప్రవేశించేందుకు ఇద్దరు చైనీయులు శనివారం ప్రయత్నించారు. భద్రతా సిబ్బంది వారిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఆ ఇద్దరిని చైనాలోని జియాంగ్జీ ప్రావిన్స్‌కు చెందిన జావో జింగ్, ఫూ కాంగ్‌గా గుర్తించారు. ఎలాంటి అధికార ప్రతాలు లేకుండా భారత్‌లోకి ప్రవేశించిన వారిద్దరినీ శనివారం రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు తూర్పు చంపారన్ జిల్లా ఎస్పీ కంతేష్ కుమార్ మిశ్రా తెలిపారు. అక్రమంగా ఎందుకు ప్రవేశించారన్న దానిపై వారిని ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు, దేశంలోకి చొరబడిన చైనా జాతీయులు చాలా వింతగా ప్రవర్తించారని, సరైన సమాధానాలు చెప్పడం లేదని ఇమిగ్రేషన్ అధికారులు తెలిపారు. వారిద్దరిని ఈ నెల 2న కూడా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. నాడు వారిని హెచ్చరించి వదిలేసినట్లు వెల్లడించారు. అయితే శనివారం మరోసారి దేశంలోకి అక్రమంగా ప్రవేశించడానికి వారు ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో గూఢచర్యం కోసమేనా అన్న అనుమానాలను తోసిపుచ్చలేమని అన్నారు. గతంలో కూడా చైనా జాతీయులు దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన సంగతిని అధికారులు గుర్తు చేశారు.

# ఢిల్లీ ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధం..

## బిల్లును తిరస్కరించండి..

## రాజ్యసభ చైర్మన్‌కు ఆప్ లేఖ

న్యూఢిల్లీ: ఢిల్లీలో పాలనాధికారాలపై కేంద్రం జారీ చేసిన ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధమని, ఇందుకు సంబంధించిన బిల్లును రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడితే అడ్డుకోవాలని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్‌కు ఆప్ లేఖ రాసింది. ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని, తద్వారా రాజ్యాంగాన్ని పరిరక్షించాలని ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా కోరారు. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉన్నది. ఢిల్లీలో పోలీస్, పబ్లిక్ ఆర్డర్, ల్యాండ్ మినహా ఇతర పాలనాధికారాలను ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో మోదీ సర్కారు మే 9న ఆర్డినెన్స్‌ను జారీచేసింది. గ్రూప్ ఏ అధికారుల పోస్టింగ్, బదిలీలకు సంబంధించి ఓ అథారిటీని ఏర్పాటు చేయాలని అందులో ప్రతిపాదించారు. ఈ అథారిటీలో సీఎం, మరో ఇద్దరు బ్యూరోక్రాట్లు సభ్యులుగా ఉంటారు. మెజారిటీ ప్రాతిపదికన నిర్ణయం తీసుకుంటారు. అయితే ఇది ఎన్నికైన ప్రభుత్వ అధికారాలకు కత్తెర వేసేలా ఉన్నదని కేజ్రీవాల్ సర్కారు ఆరోపిస్తున్నది. కేంద్రం జారీచేసిన ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# టోల్‌గేట్ వద్ద రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

అమరావతి : ఏపీలోని ఏలూరు జిల్లా పెదపాడు మండలం కలపర్రు టోల్‌గేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. ఏలూరు నుంచి గుడివాడకు వెళ్తున్న కారు జాతీయ రహదారిపై ప్రమాదం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొంది. కారులో ఉన్న శారద ( 66), డ్రైవర్ శ్రీను (45) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు . కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# వీర శైవులను బీసీల్లో చేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

**- ఎంపీ బీబీ పాటిల్**

సిద్దిపేట : వీర శైవులను బీసీల్లో చేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని.. ప్రభుత్వంలో బలిజలకు రాజకీయాల్లో సైతం ప్రాధాన్యత ఇస్తున్నారని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. ఆదివారం సిద్దిపేట రెడ్డి ఫంక్షన్ హాల్‌లో వీరశైవ బలిజ సమాజ మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీశ్ రావు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ పాటిల్ మాట్లాడుతూ.. ఏదైనా అడిగితే లేదనకుండా ఇచ్చే మంచి మనసున్న వ్యక్తి మంత్రి హరీశ్‌రావు అన్నారు.మీ ప్రేమ ఎప్పటికి ఇలాగే ఉండాలన్నారు. సిద్దిపేటను మంత్రి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారన్నారు. భవిష్యత్‌లోనూ మరింత అభివృద్ధి చేస్తారని స్పష్టం చేశారు. అంతకు ముందు డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా బసవేశ్వర జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరశైవ బలిజ సమాజం బీఆర్ఎస్‌కు అండగా ఉంటుందన్నారు. ఈ మహాసభలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాల సాయిరాం, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, వీర శైవ ప్రతినిధులు శివప్ప, ప్రశాంత్, భద్రప్ప, అశోక్, యాదగిరి, శివకుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి పెంపుడు కుక్క మిస్సింగ్..

## భద్రతా సిబ్బందిని సస్పెండ్ చేయాలని

## న్యాయమూర్తి డిమాండ్

న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గౌరంగ్ కాంత్ ఇంట్లోంచి ఆయన పెంపుడు కుక్క తప్పిపోయింది. దాంతో జడ్జి గౌరంగ్ కాంత్ ఆయన నివాసం దగ్గర ఉండే సెక్యూరిటీ సిబ్బందిపై చిందులు వేశారు. కుక్క ఇంట్లోంచి వెళ్లిపోతుంటే ఏం చేశారని మండిపడ్డారు. ఇంటి గేట్లు మూసిఉంచాలని ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు వినిపించుకోలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తన అధికారిక నివాసం దగ్గర ప్రభుత్వం నియమించిన భద్రతాసిబ్బంది నిర్లక్ష్యంవల్లే తన పెంపుడు కుక్క తప్పిపోయిందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన భద్రతాసిబ్బందిని సస్పెండ్ చేయాలని జడ్జి గౌరంగ్ కాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు ఆయన లేఖ రాశారు. ఆ లేఖ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దాంతో, చిన్న విషయానికి పెద్దగా రియాక్ట్ అయినట్లు గ్రహించిన జస్టిస్ గౌరంగ్ కాంత్ వెంటనే మాట మార్చారు. పెంపుడు కుక్క తప్పిపోయిందన్న బాధలో ఉద్వేగంతో పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశానని, వాస్తవానికి ఈ విషయంలో భద్రతాసిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తాను కోరుకోవడం లేదని ఆయన చెప్పారు. కాగా, జడ్జి ఇంటి నుంచి తప్పిపోయిన కుక్క జాడ ఇంకా తెలియరాలేదు. ఇదిలావుంటే జడ్జి గౌరంగ్ కాంత్ ప్రస్తుతం కోల్‌కతా హైకోర్టు జడ్జిగా బదిలీ అయ్యారు.

# 2.5 టన్నుల టమాటా లారీ హైజాక్

బెంగళూరు: నకిలీ ప్రమాదాన్ని సాకుగా చూపిన ఒక జంట రైతును బెదిరించి కొట్టింది. 2.5 టన్నుల టమాటా లోడ్ లారీని ఆ రైతు నుంచి హైజాక్ చేశారు . రైతు ఫిర్యాదుపై స్పందించిన పోలీసులు టమాటా లారీని ట్రాక్ చేసి స్వాధీనం చేసుకున్నారు. రహదారులపై చోరీలకు పాల్పడే ముఠాకు చెందిన ఆ జంటను అరెస్ట్ చేశారు. కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూలై 8న హిరియూరు ప్రాంతానికి చెందిన రైతు మల్లేష్ 2.5 లక్షలకు పైగా విలువైన 2.5 టన్నుల టమాటాలను లారీలో కోలార్‌కు తరలిస్తున్నాడు. కాగా, సొంతంగా లారీ నడుపుతున్న రైతు మల్లేష్‌ను కారులో వచ్చిన భార్యాభర్తలు చిక్కజాల వద్ద అడ్డుకున్నారు. అతడు తమ కారును ఢీకొట్టి దానికి నష్టం కలిగించినట్లు నాటకం ఆడారు. డబ్బుల కోసం ఆ రైతును బెదిరించారు. రైతు మల్లేష్ డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో ఆ దంపతులు, మరో ముగ్గురు కలిసి అతడ్ని కొట్టారు. అనంతరం లారీ నుంచి బయటకు తోసేశారు. 2.5 లక్షలకు పైగా విలువైన 2.5 టన్నుల టమాటాలున్న లారీని హైజాక్ చేశారు. దానిని నడుపుకుంటూ వెళ్లిపోయారు. మరోవైపు, టమాటా లారీ చోరీకి గురికావడంతో ఆందోళన చెందిన రైతు మల్లేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో ఆర్ఎంసీ యార్డ్ పోలీసులు స్పందించారు. టమాటా లారీ కదలికలను ట్రాక్ చేసి దానిని స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడులోని వేలూరుకు చెందిన 28 ఏళ్ల భాస్కర్, అతడి భార్య అయిన 26 ఏళ్ల సింధుజాను శనివారం అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న రహదారులపై దోపిడీలు చేసే ఆ ముఠాకు చెందిన మరో ముగ్గురు వ్యక్తుల కోసం పోలీసులు వెతుకుతున్నారు.

# కాంగ్రెస్ బాటలో బీజేపీ

చాలామంది బీజేపీలో చేరారు. దయచేసి తప్పుడు ఫిర్యాదులు చేయడం, తప్పుడు రిపోర్టులు ఇవ్వడం బంద్ చేయండి. నమ్ముకుని వచ్చిననాయకులను, నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తల ఆశలను వమ్ము చేయకండి. కిషన్‌రెడ్డి సిద్ధాంతం కోసం పనిచేసే వ్యక్తి. ఆయననైనా ప్రశాంతంగా పనిచేయనివ్వండి. తెలంగాణలో ఈసారి బీజేపీ అధికారంలోకి రాకుంటే మళ్లీ కష్టం అని సంజయ్ వ్యాఖ్యానించారంటే ఆ పార్టీలో పరిస్థితి ఎలా ఉందో చెప్పకనే చెబుతోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అంతర్గత ప్రజాస్వామ్యం గట్టిగా ఉండే కాంగ్రెస్‌లో ప్రస్తుతం పరిస్థితులు కుదుటపడుతుం డగా క్రమశిక్షణకు మారుపేరైన బీజేపీలో మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉండటం విశేషం.

### అర్ధంతరంగా వెళ్లిపోయిన విజయశాంతి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం నుంచి ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి అర్ధంతరంగా వెళ్లిపోయారు. ఈ ఘటన పార్టీ వర్గాల్లో చర్చకు దారితీయడంతో ఆమె ట్విటర్‌లో ఓ పోస్ట్ పెట్టారు. తెలంగాణను తీవ్రంగా వ్యతిరేకించి, తెలంగాణవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని ప్రయత్నించినవారు ఎవరైనా ఉన్న సందర్భంలో అక్కడ ఉండడం అసౌకర్యం అసాధ్యం అని విజయశాంతి ట్వీట్ చేశారు. కాగా, ఈ కార్యక్రమానికి హాజరైన ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, కిరణ్‌కుమార్‌రెడ్డిని ఉద్దేశించే విజయశాంతి ఈ వ్యాఖ్య చేసి ఉంటారని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

### ఏం మాయ చేశారో

మరో వైపు సీఎం కేసీఆర్ ఢిల్లీ వెళ్లి ఏం మాయ చేశారో, ఈడీ అధికారులను ఎలా మేనేజ్ చేశారోగానీ లిక్కర్ స్కాం కేసు నుంచి కవిత బయటపడ్డారని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీంతోనే బీజేపీ బీఆర్ఎస్ ఒక్కటేనన్న ప్రచారం చేస్తున్నారని బాంబు పేల్చారు. ప్రజల మనసులో కేసీఆర్ లేరు. కేసీఆర్ తొమ్మిదేళ్లలో చేసిన లక్ష కోట్ల దోపిడీపై కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేస్తాయి. కేసీఆర్‌ను, ఆయన కుమారుడిని కూడా బీజేపీ జైల్లో పెడుతుందని' కీలక వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్‌ని చూడగానే తన కళ్లల్లో నీళు తిరిగాయని, దీంతో బాత్‌రూంలోకి వెళ్లి ఏడ్చానని' పేర్కొన్నారు.

### కాలమే సమాధానం చెప్పాలి

మరి నేతలు ఇలా తలా మాట మాట్లాడటం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. కర్ణాటక ఓటమి అనంతరం బీజేపీ జాతీయ కార్యవర్గం ఇక్కడి పార్టీని పట్టించుకోవడం మానేసిందనే వ్యాఖ్యలు విన్పించాయి. వాటికి బలం చేకూర్చే విధంగానే ఇక్కడి పరిస్థితులు కన్పించాయి. తీరా బండి సంజయ్‌ని మార్చడం తర్వాత ఆయన స్థానంలో కిషన్ రెడ్డిని ప్రకటించడం చకచకా జరిగిపోయాయి. ఇప్పుడు పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కిషన్‌రెడ్డి ఏం చేస్తారు.? పార్టీని గాడిలో పెడతారా.? ఒకప్పుడు ప్రత్యామ్నాయం మేమే అని చేసిన ప్రచారాన్ని నిజం చేస్తారా.? వీటికి కాలమే సమాధానం చెప్పాలి.

# మణిపూర్ క్రీడాకారులకు అండగా తమిళనాడు ప్రభుత్వం

అక్కడి ప్రస్తుత పరిస్థితులను తమిళనాడు తీవ్రమైన ఆందోళన, వేదనతో చూస్తోందని అన్నారు. తమిళ సంస్కృతి ప్రేమ, సంరక్షణతో జీవిస్తోందని యాతుం ఊరే, యావరుం కేళిర అంటే ప్రతి ప్రదేశమూ నాదే, ప్రజలందరూ నా బంధువులే అనే సూక్తిని స్టాలిన్ హైలైట్ చేశారు. తమిళనాడులో మణిపూర్ క్రీడాకారుల శిక్షణపై తన ఆదేశాలకు ఇది ఆధారం అని ఆయన తెలిపారు.మణిపూర్ నుండి ఈ ప్రయోజనం పొందాలనుకునే వారు o91-8925903047ని సంప్రదించవచ్చు లేదా ఐడి ప్రూఫ్, శిక్షణ అవసరాలతో సహా వివరాలను ఇమెయిల్ కు చేయవచ్చని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, ఎంకే స్టాలిన్ ఆహ్వానంపై బీజేపీ నుంచి పదునైన ప్రతిస్పందన వచ్చింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె అన్నామలై స్పందిస్తూ స్టాలిన్ నిద్ర నుంచి మేల్కొన్నాడని, రాజకీయవేత్తలాగా వ్యవహరిస్తున్నారని నిందించారు. ఖేలో ఇండియా గేమ్‌లను ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వానికి టోర్నమెంట్ కోసం క్రీడాకారులకు ఎలా శిక్షణ ఇవ్వాలో కూడా తెలుసునని అన్నారు. మణిపూర్‌లో ఏమి జరుగుతుందో స్టాలిన్‌కు తెలియదని ఆరోపించారు. పుత్తుకోట్టైలోని వెంగైవాయల్‌లోని దళిత నివాసితులకు అందించే ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్‌లో మానవ మలం కనిపించిన సంఘటనను అన్నామలై ప్రస్తావిస్తూ ఈ సంఘటన జరిగి 200 రోజులు గడిచిపోయినప్పటికీ నేరస్థుల గురించి ఎటువంటి పురోగతి లేదని అన్నారు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో వైరల్ కావడంతో ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఆరుగురిని అరెస్టు చేశారని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరిస్తాయని అన్నామలై అన్నారు. ఈ సంఘటనను బాధితులకు తీవ్ర అన్యాయం జరిగిందని మణిపూర్ ప్రభుత్వం ఈ విషయంపై చర్య తీసుకుందని, దోషులకు ఉరిశిక్షను నిర్ధారించే ప్రయత్నాలను ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ వాగ్దానం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. మణిపూర్ చాలా కాలంగా సమస్యలను ఎదుర్కొంటోందని, 2014 తర్వాత బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాతే శాంతి నెలకొందని అన్నారు. మంత్రివర్గంలో ఉన్న ఆయన కుమారుడు ఉదయనిధిని 'ప్రమోట్' చేయడానికి స్టాలిన్ నిరంతరం క్రీడల గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. స్టాలిన్ కావేరి దృష్టిపెట్టాలని కర్ణాటక నుండి రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాను పొందేలా చూడాలని డిమాండ్ చేశారు.

# ఏపీలో మరో కొత్త రాజకీయ పార్టీ

అందుకోవాలని వైఎస్ జగన్ ఈసారి పవర్ చేతికి రాకుంటే ఉనికికే ప్రమాదమని టీడీపీ, కింగ్ మేకర్ కావాలని జనసేనలు అన్ని రకాల అస్త్రశస్త్రాలు రెడీ చేస్తున్నాయి. మధ్యలో పొత్తు పొడుపులు ఇలా ఏపీ రాజకీయమంతా హాట్ హాట్‌గా వుంది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో మరో కొత్త రాజకీయ పార్టీ అవతరించింది. చిత్తూరు జిల్లాకు చెందిన బీసీ నేత రామచంద్ర యాదవ్ కొత్త పార్టీని ప్రకటించారు.

గుంటూరు శివారులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఆదివారం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన "భారత చైతన్య యువజన పార్టీ (బీసీవైపీ)"ని ప్రకటించారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే లక్ష్యంతో పార్టీని స్థాపించానని రామచంద్ర యాదవ్ తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే కొత్త రాజకీయ ప్రస్థానం జరగాల్సిన అవసరం వుందని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు రామచంద్రయాదవ్ వాలంటీర్ వ్యవస్థపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నెలకు రూ.5 వేల గౌరవ వేతనం పేరుతో వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల వైసీపీ సమావేశం ముగిసిన తర్వాత వాలంటీర్లతో చెత్తను ఎత్తించారని రామచంద్ర యాదవ్ ఆరోపించారు.

# వివేకా కేసులో అవినాష్ రెడ్డి అనూహ్య నిర్ణయం

ముందు చోటు చేసుకున్న ఈ ఘటన రాష్ట్రంలో కలకలం రేపింది. మాజీ మంత్రి దేవగుడి ఆదినారాయణ రెడ్డి ప్రమేయం ఉన్నట్లు అప్పట్లో వార్తలొచ్చాయి. దాన్ని ఆయన తోసిపుచ్చారు. హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. వైఎస్ వివేకా ఇంటి వాచ్‌మన్ రంగయ్య, సన్నిహితుడు ఎర్ర గంగిరెడ్డి, కడప లోక్ సభ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, మాజీ మంత్రి ఆది నారాయణరెడ్డి, మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిల పేర్లను చేర్చారు. ఈ పరిణామాల మధ్య తాజాగా అనూహ్య నిర్ణయం తీసుకున్నారు అవినాష్ రెడ్డి. సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు లేఖ రాశారు. కర్ణాటక క్యాడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి ప్రవీణ్ సూద్ కొద్దిరోజుల కిందటే సీబీఐ డైరెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించారు. గతంలో పని చేసిన రామ్ సింగ్ స్థానంలో ప్రవీణ్ సూద్ అపాయింట్ అయ్యారు.ఇప్పుడు తాజాగా రామ్ సింగ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు అవినాష్ రెడ్డి.

ఆయనపై ఫిర్యాదు చేశారు. రామ్ సింగ్ హయాంలో వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు దర్యాప్తు మొత్తం పక్కదారి పట్టిందని పేర్కొన్నారు. పక్షపాత వైఖరితో రామ్ సింగ్ దర్యాప్తు చేశారంటూ ఆరోపించారు. రామ్ సింగ్ హయాంలో జరిగిన దర్యాప్తును పునఃసమీక్షించాలని అవినాష్ రెడ్డి కొత్త సీబీఐ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.సీబీఐ దాఖలు చేసిన రెండు చార్జ్‌షీట్ల ఆధారంగా అవినాష్ రెడ్డి ఈ లేఖ రాయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

వివేకా రెండో వివాహం, బెంగళూరులో ల్యాండ్ సెటిల్‌మెంట్ అంశాలను సైతం ఆయన తన లేఖలో ప్రస్తావనకు తీసుకొచ్చారు. గతంలో వివేకా వద్ద కారు డ్రైవర్‌గా పని చేసి, అనంతరం అప్రూవర్‌గా మారిన దస్తగిరి వ్యవహార శైలినీ గుర్తు చేశారు. రెండో భార్య షమీమ్‌తో ఆస్తి తగాదా ఉన్న విషయాన్ని కూడా అవినాష్ రెడ్డి తన లేఖలో పొందుపరిచారు. ఆస్తి పత్రాలను ఎత్తుకెళ్లడానికే వివేకాను హత్య చేసి ఉండొచ్చని పేర్కొన్నారు. ఆస్తి కోణంలో ఇప్పటివరకూ విచారణ జరగలేదని అవినాష్ రెడ్డి తేల్చి చెప్పారు. విచారణలో రామ్‌సింగ్ చేసిన తప్పులని సవరించాలని విజ్ఞప్తి చేశారు. నిజమైన నేరస్తులకు శిక్ష పడేలా చేయాలని కోరారు.

# వేరే పార్టీల నుంచి వస్తేనే ప్రాధాన్యత ఇస్తారా

పట్టించుకోరా అంటూ తన మనసులోని ఆక్రందన బయటపెట్టేశారు. ఆయనే మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్. ఎప్పుడూ అధికార పార్టీపై నిప్పులు చెరుగుతూ ప్రతీ విషయంలోనూ కాంగ్రెస్ పార్టీ గొంతుకై వినిపించే పొన్న ప్రభాకర్ ఇప్పుడు ఇలా పార్టీ నాయకత్వంపై అసంతృప్తి ఎందుకు వ్యక్తం చేయడానికి కారణం మొన్న ఏఐసీసీ ప్రకటించిన ఎన్నికల కమిటీ లిస్టే. ఏఐసీసీ ప్రకటించిన ఎన్నికల కమిటీలో పొన్నం ప్రభాకర్ పేరు కనిపించలేదు. దీంతో పొన్నం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. అధిష్ఠానాన్ని కలిసి తాడో పేడో తేల్చుకొనేందుకు ఆదివారం పొన్నం వర్గీయులు హైదరాబాద్ వెళ్లాలని నిర్ణయించుకున్నట్టు కూడా తెలుస్తోంది. పార్టీలో తన గొంతున గట్టిగా వినిపిస్తూ బలమైన నేతగా పేరు తెచ్చుకున్న పొన్నంకు ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఇచ్చిన ప్రాధాన్యత కూడా తనకు ఇవ్వడం లేదని రగిలిపోతున్నారు. ఏఐసీసీ ప్రకటించిన ఎన్నికల కమిటీలోనైనా తనకు ప్రాధాన్యం లభిస్తుందని ఆశించినా అక్కడ కూడా మొండిచెయ్యే చూపించటంతో పొన్నం తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్టు తెలుస్తోంది.ఇదిలా ఉంటే హైదరాబాద్‌కు వచ్చిన కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసి తనలో ఉన్న అంసతృప్తిని వెల్లగక్కటంతో పాటు తనకు జరుగుతున్న అన్యాయం గురించి నిలదీసేందుకు సిద్ధమైనట్టు సమాచారం. అలాగే పార్టీ అధిష్ఠానం దగ్గరకు వెళ్లి తమ నాయకుడికి న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని ఇతర పార్టీల నుంచి వచ్చి కాంగ్రెస్‌లో పెత్తనం చేస్తున్న నాయకుల భరతం పడతామని పొన్నం ప్రధాన అనుచరులు వేడి మీదున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఇప్పటికే తన నివాసంలో డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణతో పొన్నం భేటీ అయ్యారు. ముఖ్య కార్యకర్తలతో అంతర్గత సమావేశం నిర్వహించారు. పొన్నంకు హైకమాండ్ నుంచి పిలుపు రాకపోతే కరీంనగర్‌లోని 7 నియోజకవర్గాల నుంచి దాదాపు 500 కార్లలో హైదరాబాద్‌కు వెళ్లి రేవంత్ రెడ్డిని కలిసి తమ సత్తా నిరూపించుకుంటామని కార్యకర్తలు చెప్తున్నారు. పార్లమెంట్‌లో ప్రత్యేక తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమనేత పొన్నం ప్రభాకర్‌ను కాంగ్రెస్ ఎలా మరిచిపోయిందని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.

# కుండపోత కంటిన్యూస్

ఈ క్రమంలో వాతవరణ శాఖ మరో బిగ్ అలర్ట్ ఇచ్చింది. బంగాళఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడిందని దాని ప్రభావం తెలంగాణపై గట్టిగానే పడనుందని హెచ్చరించింది. 24వ తేదీన బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ అల్పపీడనం దక్షిణ ఒడిషా, ఉత్తర ఆంధ్రప్రదేశ్ సమీపంలోని వాయవ్య బంగాళాఖాతం పరిసరాల్లోని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడనుందని పేర్కొంది. అయితే ఈ అల్పపీడన ప్రభావం వల్ల తెలంగాణలో నేటి నుంచి మూడు నుంచి నాలుగు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. 25, 26వ తేదీల్లో తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీవర్షాలు పడే అవకాశాలు కూడా ఉన్నాయని హెచ్చరించింది.అయితే ఆదివారం ఉదయం నుంచి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, ములుగు, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కాగా సోమవారం రోజున కూడా ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఇక మిగిలిన ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వర్షాల తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని ప్రజలు ఈ నాలుగైదు రోజులు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని అధికారులు సూచించారు.ఇదిలా ఉంటే తెలంగాణతో పాటు అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటికే వాయువ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండగా దీని ప్రభావంతో వచ్చే మూడు రోజులు రాయలసీమ, కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. అయితే ఈ అల్పపీడనం మరో రెండు రోజుల్లో వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. కాగా మొత్తానికి మరో నాలుగైదు రోజులు తెలంగాణ, ఏపీలో కుండపోత వర్షాలుంటాయని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు.

# బీఆర్ఎస్‌లో ఏం జరుగుతుంది.?

పుచ్చుకున్నారు. కాగా వచ్చే ఎన్నికల్లో గద్వాల టికెట్ ఇస్తామని పార్టీ అధిష్ఠానం హామీ ఇచ్చిందో ఏమో తన బలగాన్ని మొత్తం కాంగ్రెస్‌లోకి పట్టుకొచ్చేశారు సరిత. ఒకేసారి 42 మంది సిట్టింగులను తీసుకొచ్చేశారు. అందులో 30 మంది సర్పంచులు, 12 మంది ఎంపీటీసీలు ఉన్నారు. వీళ్లంతా హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

ఈ సిట్టింగ్‌లతో పాటు గద్వాల నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. నేతలందరికీ కాంగ్రెస్ కండువాలు కప్పి అందరినీ పార్టీలోకి ఆహ్వానించారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీలో అందరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. గద్వాల జిల్లా కాంగ్రెస్ కంచుకోట అని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. పాలమూరులో అన్ని ఎమ్మెల్యే స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరనుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాలమూరు ఎత్తిపోతల పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గద్వాల జిల్లా అమ్మగారి బంగ్లాలో బందీ అయ్యిందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. గద్వాల ప్రజలను బంగ్లా ముందు బానిసలుగా మార్చారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు తన పాలనపై నమ్మకం ఉంటే మరోసారి సిట్టింగులందరికీ టికెట్లు ఇచ్చి తానూ గజ్వేల్ నుంచి పోటీచేయాలని రేవంత్ మరోసారి సవాల్ విసిరారు.

# మళ్లీ ఉగ్రరూపం దాల్చిన యమునా

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) యమునా నది మళ్లీ పెరిగింది. ఢిల్లీ వద్ద యమునా నది నీటి మట్టం మళ్లీ 206 మీటర్లకు చేరిందని సెంట్రల్ వాటర్ కమిషన్ తెలిపింది. ఆదివారం ఉదయం 10 గంటలకు ఢిల్లీ రైల్వే బ్రిడ్జి వద్ద 206.01 మీటర్ల ఎత్తులో ప్రవచహిస్తోంది. సాయంత్రానికి 4 నది 206.7 మీటర్లు పెరిగే అవకాశం ఉంది. దీంతో నది పరివాహక ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీడబ్ల్యూసీ సూచించింది. శనివారం రాత్రి 10 గంటల వరకు యమునా నది గరిష్ట స్థాయి 205.02 మీటర్ల వద్ద ఉంది.గంటల వ్యవధిలోనే 206 మీటర్లకు చేరింది. హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజీ నుంచి విడుదలైన నీరు దాదాపు 36 గంటల తర్వాత దేశ రాజధానికి చేరుకుంది. మరోవైపు బ్యారేజీ నుంచి 2 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేయడంతో ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తమైంది.

"పరిస్థితి ఆందోళనకు దారితీసింది. నివాసితుల భద్రత కోసం ప్రభుత్వం చురుకైన చర్యలు తీసుకోవాలని తీసుకుంటుంది" అని ఢిల్లీ రెవెన్యూ మంత్రి అతిషి చెప్పారు. పరిస్థితిని పరిష్కరించడానికి, అధికారులు సెంట్రల్ జిల్లా, తూర్పు జిల్లా లేదా యమునా బజార్, యమునా ఖాదర్ వంటి ప్రాంతాల్లో సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఢిల్లీలోని యమునా నీటి మట్టం రాజధానిలోని వరద ప్రభావిత లోతట్టు ప్రాంతాల్లో సహాయ, పునరావాస పనులపై ప్రభావం చూపే అవకాశం ఉందని అధికారులు శనివారం హెచ్చరించారు. మరోవైపు ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలోని హిండన్ నదిలో శనివారం నీటిమట్టం పెరగడంతో సమీపంలోని ఇళ్లు నీట మునిగాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అప్రమత్తం చేశారు. ఛిజర్సీ నుంచి ఎకోటెక్ వరకు మూడు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరింది. ఇళ్లలో నుంచి ప్రజలను ఖాళీ చేయించారు. అయితే నది ఇంకా ఎక్కడా ప్రమాద స్థాయిని దాటలేదని అదనపు పోలీసు కమిషనర్ సురేష్‌రావు కులకర్ణి తెలిపారు. ఘజియాబాద్‌లో గత 48 గంటల్లో హిండన్ నది ప్రవాహం 10,575 క్యూసెక్కుల మేర పెరిగి, రాజ్ నగర్ ఎక్స్‌టెన్షన్ సమీపంలోని ఎగువ ప్రాంతాలను వరదలు ముంచెత్తడంతో శుక్రవారం సాయంత్రం నుండి కనీసం 1,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు శనివారం తెలిపారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌తో సహా ఎగువన ఉన్న రాష్ట్రాలు భారీ వర్షాలు కురిశాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో జూలై 25 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

# విభిన్నంగా చంద్రబాబు ప్రచార వ్యూహం

డిమాండ్ నేపథ్యంలో.. చంద్రబాబు ప్రణాళికలు పార్టీకి అనుకూలంగా ఉంటాయని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటనల వల్ల నేతలందరినీ కలిసేందుకు, వారితో మాట్లాడేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇలాగే కొనసాగితే వివిధ నియోజకవర్గాల్లోని అసమ్మతి నేతలను బుజ్జగించేందుకు అవకాశం లేకపోలేదనే సంకేతాలు కనిపిస్తున్నాయి. నాయకులు పార్టీ కోసం పనిచేసేలా చేయాలని కూడా ఆయన భావిస్తున్నారు.

### పార్టీ కార్యకర్తల నివాసాలకూ వెళ్లే అవకాశం

రాష్ట్రంలో రాజకీయ వాతావరణం మరింత వెడెక్కేలోగా పార్టీనీ సన్నద్ధం చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే 55 వరకు నియోజకవర్గాల్లో సమీక్షలు, విశ్లేషణలు చేసి ఇన్‌ఛార్జ్‌లను సన్నద్ధం చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ వైఫల్యాన్నిఎండగడుతూ చంద్రబాబు తనయుడు, పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పేరుతో చేస్తున్న పాదయాత్రకు ప్రజలు కూడా ఆసక్తి చూపుతున్నారు. పార్టీ కేడర్‌ను, పునాదిని పటిష్టం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పార్టీలో ముఖ్యుల నుంచి వస్తున్న వినతుల నేపథ్యంలో ఆయన జిల్లాల్లో పర్యటించాలని గ్రామాల్లో బస చేయాలని నిర్ణయించుకున్నారు. గడిచిన నాలుగు నెలల్లో పార్టీ కార్యకర్తల పనితీరును సమీక్షించేందుకు ప్రాంతాల వారీగా సమావేశాలు చంద్రబాబు నిర్వహించారు. ప్రస్తుతం మారుమూల ప్రాంతాల్లో ఉండాలని ప్లాన్ చేస్తున్న ఆయన తదుపరి కదలిక చాలా ఆసక్తికరంగా ఉండనుంది. ఎన్నికలు జరిగే నాటికి కార్యకర్తల్లో విశ్వాసం నింపేందుకు ఆయన పార్టీ కార్యకర్తల నివాసాల్లో బస చేయాలని భావిస్తున్నారు. గ్రామ పర్యటనలు, బసల్లో కూడా ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని సమస్యల పరిష్కారానికి తగిన వాగ్దానాలు చేసే అవకాశం ఉంటుందని పార్టీ నేతలు విశ్వసిస్తున్నారు.

### పవన్ కల్యాణ్ వారాహి యాత్ర

మరో వైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా వారాహి యాత్ర చేపట్టనున్నారు. లోకేష్, చంద్రబాబు, పవన్ పర్యటనలు మూడు భిన్నమైన ప్రాంతాల్లో ఉండేలా ప్లాన్ చేసుకుంటారు. మరో వైపు ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి వారానికో సభ ద్వారా జిల్లాల పర్యటనకు వెళ్తున్నారు. అవే రాజకీయ ప్రచార సభలుగా మారాయి. అవేనా ఇంకా ఏమైనా జిల్లాల పర్యటనలు చేస్తారా అన్నది స్పష్టత రావాల్సి ఉంది.

# టార్గెట్ అధికారం

ఆదరాబాదరాగా కాకుండా ఈసారి పకడ్బందీ ప్రణాళికతో ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఇందుకోసం ఏకంగా వంద రోజులపాటు నిత్యం ప్రజల్లో ఉండాలని నిశ్చయించుకుంది. ఈ వందరోజుల ప్రణాళికలో సభలు, సమావేశాలు, రాజకీయ వ్యవహారాలు, పార్టీలో చేరికలు, యాత్రలు, సామాజిక వర్గాలవారీగా డెకరేషన్లు, ఎన్నికల మేనిఫెస్టో వంటి వాటిపై చర్చించనుంది. అంతేకాదు వీటిని ప్రజల్లో బలంగా తీసుకెళ్లేందుకు సామాజిక మాధ్యమాలను విరివిగా వాడుకోనుంది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు వంటి వారి రాకతో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా మారింది. అయితే ఈ బలం సరిపోదని, భారత రాష్ట్ర సమితి బలంగా ఉన్న తెలంగాణలో ఇంకా బలమైన నేతలు చేరాలని అపార్ట్ నాయకులు భావిస్తున్నారు.

### ఐక్యతా రాగం

అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉండే పార్టీలో నేతలు మొత్తం ఐక్యత రాగం ఆలపించాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందులో భాగంగా మేమంతా ఒక్కటే అనే సంకేతాలు ఇచ్చేలాగా బస్సు యాత్ర నిర్వహించాలని సూత్రప్రాయంగా ఒక అంగీకారానికి వచ్చారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు వ్యూహాలపై ఇప్పటికే కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంట్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు భేటీ అయ్యారు. మేమంతా ఒక్కటే అనే సంకేతాన్ని ఈ సమావేశం ద్వారా పార్టీ శ్రేణులకు ఇచ్చారు. అంతేకాదు ఎన్నికల్లో ఆచరించాల్సిన వ్యూహాలపై కూడా ఆ సమావేశంలో చర్చించారు. తర్వాత నాలుగు రోజుల వ్యవధి లోనే గాంధీభవన్లో సమావేశం నిర్వహించడం, దానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నేతలు మొత్తం హాజరు కావడం విశేషం.

# కేసీఆర్ మరో అస్త్రం

ఇక ఇప్పుడు మైనార్టీలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్ని లక్ష్యంతో బీసీ బంధు తరహాలోనే వంద శాతం సబ్సిడీతో లక్ష రూపాయలు ఇచ్చేందుకు పచ్చజెండా ఊపింది. మైనార్టీలకు లక్ష సాయం పథకాన్ని తీసుకొస్తున్నట్టు మూడు రోజుల కిందే మంత్రి హరీశ్ రావు తెలపగా ఏకంగా పథకానికి సంబంధించిన జీవోను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అయితే ఈ మైనార్టీలకు లక్ష రూపాయల పథకానికి సంబంధించిన విధి విధానాలు త్వరలోనే విడుదల కానున్నాయి. దీనికి కూడా బీసీ బంధు మాదిరిగానే కండీషన్లు ఉండే అవకాశమున్నట్టు తెలుస్తోంది. అయితే ఎలాంటి నిబంధనలు పెట్టనున్నారో తెలియాల్సి ఉంది. కాగ మైనార్టీల కోసం ప్రభుత్వం లక్ష స్కీమ్ పథకాన్ని తీసుకొచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో త్వరలోనే ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ సర్కారు వరుస పథకాలు ప్రారంభించటంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. దళిత బంధుతో ఆ వర్గాన్ని, బీసీలకు లక్ష సాయంతో వారిని బీఆర్ఎస్ వైపు తిప్పుకునే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ముస్లింలకు కూడా ప్రత్యేక పథకాన్ని అమలు చేసి వాళ్లను కూడా ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## వేసవిలో ఒంట్లో వేడి పెరగకూడదంటే

# ఏం చేయాలో తెలుసా..?

వేసవి వచ్చిందంటే చాలు ఎండలు మండిపోతాయి. ఈ ఎండలవల్ల నిత్యం శరీర ఉష్ణోగ్రతలు హెచ్చుతగ్గులకు లోనవుతాయి. బాడీ డీహైడ్రేషన్‌కు గురవుతుంది. దీనివల్ల తరచూ ఒళ్లు అలసిపోయి నీరసం ఆవహిస్తుంది. అలాంటి పరిస్థితి రావద్దంటే బాడీ డీహైడ్రేట్ కాకుండా కాపాడుకోవాలి. శరీర ఉష్ణోగ్రతలు పెరగకుండా చూసుకోవాలి. అందుకోసం కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటిస్తే సరిపోతుంది. మరి ఆ చిట్కాలు ఏంటో చూద్దామా..?

**శరీర ఉష్ణోగ్రతలను తగ్గించే చిట్కాలు..**ప్రతి రోజూ క్రమం తప్పకుండా నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు తాగడం ద్వారా శరీరంలో ఉష్ణోగ్రతలు తగ్గి చల్లబడుతుంది. అదేవిధంగా రోజూ ఉదయం కొబ్బరి నూనె లేదా పొద్దు తిరుగుడు నూనెతో శరీరానికి మర్దన చేసుకుని స్నానం చేయడంవల్ల కూడా ఒంట్లో వేడి తగ్గుతుంది. రోజూ రెండు కప్పులు తాటి బెల్లం కలిపిన నీళ్లను తాగడం ద్వారా కూడా శరీరంలో వేడిని తగ్గించుకోవచ్చు.అంతేగాక క్రమం తప్పకుండా ఎర్ర మందారం టీ తాగడంవల్ల కూడా శరీర ఉష్ణోగ్రతలు తగ్గుతాయి.కుంకుమ పువ్వు కలిపిన పాలు తాగడం ద్వారా కూడా శరీరంలో వేడిని తగ్గించుకోవచ్చు.సోంపు, జీలకర్ర, ధనియాలు రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు తాగడంవల్ల కూడా ఒంట్లో వేడి తగ్గుతుంది. దానిమ్మ గింజల్లో కూడా శరీరంలోని వేడిని తగ్గించే లక్షణం ఉంది. రెండు మూడు రోజులకు ఒకసారైనా దానిమ్మ గింజలు తినడం లేదా దానిమ్మ రసం తాగడంవల్ల శరీరం చల్లగా ఉంటుంది. అంతేగాక మెంతులను వేయించి, పొడిచేసి రోజూ గోరు వెచ్చటి నీటితో కలిపి తాగడం ద్వారా కూడా ఒంట్లో వేడిని తగ్గించుకోవచ్చు. ఈ చిట్కాలతోపాటే వేడిచేసే ఆహార పదార్థాలైన పుల్లటి పండ్లు, బీట్‌రూట్‌లు, క్యారెట్‌లను వేసవిలో ఎక్కువగా తినకుండా ఉండటం ద్వారా కూడా శరీర ఉష్ణోగ్రతలను అదుపులో పెట్టుకోవచ్చు.

# నిజమైన అభిమానుల కోసం

అగ్ర కథానాయిక తాప్సీ ఇటీవల 'తాప్సీక్లబ్.కామ్' అనే వెబ్‌సైట్‌ను ఆరంభించింది. నిజమైన అభిమానులతో తన వ్యక్తిగత, సినిమా విశేషాలను పంచుకునేందుకు ఈ వెబ్‌సైట్ వేదికగా ఉంటుందని ఈ భామ పేర్కొంది. సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫామ్స్ మొత్తం విద్వేషంతో నిండిపోయాయని, నిజమైన అభిమానులు ఎవరో తెలుసుకోలేని పరిస్థితి ఉందని తాప్సీ ఆవేదన వ్యక్తం చేసింది.నిజాయితీగా తన సినిమాలను ఇష్టపడేవారి కోసం ఈ వెబ్‌సైట్‌ను తీర్చిదిద్దానని చెప్పుకొచ్చింది. ఆమె మాట్లాడుతూ 'ఈ సైట్‌లో నిజమైన అభిమానులకే ప్రవేశం ఉంటుంది. నేను చేస్తున్న సినిమాలకు సంబంధించిన విశేషాలను ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకుంటాను. అలాగే వారితో ప్రతీ వారం ముఖాముఖీ ఉంటుంది.నా పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను కూడా నిర్వహించాలనుకుంటున్నా. ప్రస్తుతం సోషల్‌మీడియాను నమ్మే పరిస్థితి లేదు. అక్కడ ట్రోలర్స్ ఎక్కువైపోయారు. నిజమైన అభిమానులకు చేరువగా ఉండాలనే లక్ష్యంతో ఈ సైట్‌ను మొదలుపెట్టాను' అని తాప్సీ పేర్కొంది. ప్రస్తుతం ఈ భామ హిందీలో షారుఖ్‌ఖాన్ సరసన 'డంకీ' చిత్రంలో నటిస్తున్నది.

## రవితేజ టైగర్ నాగేశ్వర్ రావు నుంచి

# ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్..!

క్రాక్ లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ధమాకా, వాల్తేరు వీరయ్య సినిమాలతో మంచి సక్సెస్ అందుకున్నాడు రవితేజ (%ఘుజఊ ౹వయిు%). ప్రస్తుతం మాస్ మహారాజా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉండగా.. వీటిలో ఒకటి పాన్ ఇండియా సినిమా టైగర్ నాగేశ్వర్ రావు (%ఱఅస్త్రవతీ చీుస్త్రవంఖుతీు ఘుశీ%). వంశీ (%ఖుఎంవవ%) దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రేణూదేశాయ్ హేమలత లవణం పాత్రలో నటిస్తోంది.ఇప్పటికే విడుదల చేసిన టైగర్ నాగేశ్వర్ రావు లుక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తల ప్రకారం టైగర్ నాగేశ్వర్ రావు టీజర్ కట్ పూర్తయింది.

అంతేకాదు రవితేజ తన పాత్రకు డబ్బింగ్ చెప్పుకోవడం మొదలుపెట్టాడని ఇన్‌సైడ్ టాక్. ఇతర నటీనటుల డబ్బింగ్ వర్క్ మాత్రమే పెండింగ్‌లో ఉందట. 1970స్ కాలంలో స్టూవర్ట్‌పురంలో పాపులర్ దొంగగా పేరు గాంచిన టైగర్ నాగేశ్వర్ రావు జీవిత కథ నేపథ్యంలో టైగర్ నాగేశ్వర్ రావు తెరకెక్కుతుంది. బాలీవుడ్ బ్యూటీ కృతిసనన్ సోదరి నుపుర్ సనన్ ఈ పాన్ ఇండియా ప్రాజెక్టుతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఈ చిత్రంలో గాయత్రి భరద్వాజ్ సెకండ్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది.

అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ దర్శకనిర్మాత, నటుడు అనుపమ్ ఖేర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. టైగర్ నాగేశ్వర్ రావు అక్టోబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది..రవితేజ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి ఈగల్ సినిమాటోగ్రాఫర్ కమ్ డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ వీడియో ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది.

# బికినిలో ప్రియా ప్రకాష్ వారియర్

ఒకే ఒక్క కన్ను గీటుతో దేశ వ్యాప్తంగా ట్రెండ్ అయి పాపులారిటీ తెచ్చుకుంది మలయాళీ భామ ప్రియా ప్రకాష్ వారియర్. ఆమె ఫస్ట్ మూవీ 'ఒరు అదార్ లవ్' బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ఆకట్టుకోలేకపోయినా ఆ చిత్రంలోని కన్ను గీటు సీన్ ప్రియా ప్రకాశ్ కు మంచి పాపులారిటీ తెచ్చిపెట్టింది. ప్రియా ప్రకాష్ అందంతో ఆకట్టుకోవడమే కాకుండా.. మెస్మరైజ్ చేసే యాక్టింగ్ స్టైల్ తో సినిమాకే స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ బ్యూటీ నెట్టింట కొత్త కొత్త ఫొటోలను పోస్ట్ చేస్తూ అప్పుడప్పుడు కుర్రకారు మనసు దోచేస్తుంటుంది. సోషల్‌మీడియాలో చురుకుగా ఉంటూ నెటిజన్లను కట్టిపడేస్తుంటుంది.ప్రస్తుతం ఈ బ్యూటీ ఈ భామ వెకేషన్ టూర్ లో బిజీగా ఉంది. బ్యాంకాక్‌లో తన స్నేహితులతో కలిసి సరదాగా షికార్లు చేస్తుంది. తాజాగా బీచ్‌లో దిగిన ఫోటోలను ప్రియా ప్రకాష్ షేర్ చేసింది. ఈ ఫోటోలలో పసుపురంగు టాప్.. లైట్ బ్లూ బికినిలో కనిపిస్తూ.. అటూ ఫ్యాన్స్‌తో పాటు ఇటు నెటిజన్లను బాగా ఆకట్టుకుంటోంది. ఇక ఈ టూర్‌కు సంబంధించిన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకోగా.. ప్రస్తుతం అవి నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. ప్రస్తుతం ప్రియా వారియర్ ఆశలన్నీ పవన్ కల్యాణ్ నటిస్తోన్న బ్రో చిత్రం పైనే.. ఈ చిత్రంలో సాయిధరమ్ తేజ్ మరో లీడ్ రోల్ చేస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోన్న ఈ చిత్రం జులై 28న థియేటర్లలో గ్రాండ్ గా విడుదలకు రెడీ అవుతుంది.

## మెగా ఫ్యాన్స్‌కు

# మాస్ అప్‌డేట్..

### భోళా శంకర్ ట్రైలర్ డేట్ లాక్..!

వాల్తేరు వీరయ్యతో ఊహించని రేంజ్‌లో హిట్టు కొట్టిన మెగా స్టార్ ఇప్పుడు అదే ఊపుతో భోళా శంకర్‌తో ప్రేక్షకులు ముందుకు వస్తున్నాడు. తమిళంలో కోట్లు కొల్లగొట్టిన వేదాళం సినిమాకు రీమేక్‌గా ఈ సినిమా తెరకెక్కింది. ఇప్పటికే రిలీజైన పాటలు, టీజర్ గట్రా సినిమాపై వీర లెవల్లో అంచనాలు క్రియేట్ చేశాయి. ముఖ్యంగా మెగా అభిమానులు మాత్రం ఈ సినిమా కోసం ఈగర్‌గా వేయిట్ చేస్తున్నారు.

ఓ వైపు మోహర్ రమేష్ వెనుకున్న ఫ్లాపుల మూట కనిపిస్తున్నా.. మరో వైపు బాస్ సినిమా, అందులోనూ అభిమాని కాబట్టి సినిమాలో స్టఫ్ మాములుగా ఉండదని ధీమాగా ఉన్నారు.మరో మూడు వారాల్లో రిలీజ్ కాబోతున్న ఈ సినిమా చక చక ప్యాచ్ వర్క్ పూర్తి చేసుకుంటుంది. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్ అప్‌డేట్‌ను ప్రకటించారు.

జూలై 27న ఈ సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేస్తున్నట్లు ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. చేతిలో కత్తి పట్టుకుని మాస్ అవతారంలో ఉన్న చిరు లుక్ అదిరిపోయింది. ఇప్పటివరకు రిలీజైన పోస్టర్‌లలో ఈ లుక్ మాత్ర వేరే లెవల్లో ఉంది. ఇక త్వరలోనే మేకర్స్ ప్రమోషన్‌లు కూడా షురూ చేయనున్నట్లు తెలుస్తుంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకు మెహర్ రమేష్ దర్శకత్వం వహించాడు.

సిస్టర్ సెంటిమెంట్ ప్రధానంగా సాగే ఈ సినిమాలో కీర్తి సురేష్ చిరుకు చెల్లెలిగా కనిపించనుంది. మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్‌గా నటించింది. ఏకే ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై అనీల్ సుంకర ఈ సినిమాను నిర్మించాడు. సుశాంత్ కీలకపాత్రలో కనిపించనున్నాడు.

# పుట్టింటికి వచ్చినట్టుంది..

## బాలీవుడ్ రీఎంట్రీపై హేమమాలిని ఇంట్రెస్టింగ్ కామెంట్స్

బాలీవుడ్ నటులు ధర్మేంద్ర, హేమమాలిని గారాలపట్టి ఈశా దేవోల్. తల్లి నుంచి భరతనాట్యం, తండ్రి నుంచి నటన వారసత్వంగా పొందింది. భారీ అంచనాలతో ఇండస్ట్రీలోకి వచ్చిన ఆమెకు మొదట్లో హిట్లు పలకరించినా తర్వాత విజయాలు ముఖం చాటేశాయి. పెండ్లి, పిల్లల బాధ్యతలతో గ్యాప్ తీసుకుంది. దాదాపు పదేండ్ల విరామం తర్వాత మళ్లీ తన అదృష్టం పరీక్షించుకుంటున్న ఈశా చెప్పిన ముచ్చట్లు ఇవితల్లినయ్యాక సినిమాలకు విరామం ప్రకటించాను. అమ్మదనాన్ని పూర్తిగా ఆస్వాదించాలని ఈ నిర్ణయం తీసుకున్నా. నా ఇద్దరు కూతుళ్లు నాకు రెండు కండ్లు. వారి ఆలనాపాలనతో నేను కెరీర్‌కు దూరమయ్యానన్న సంగతే మర్చిపోయాను. అమ్మగా లభించే తృప్తి మరే పనిలోనూ దొరకదు.అమ్మదనం ప్రతి మహిళకు బాధ్యతతో కూడిన వరం లాంటిది. చిన్నప్పటి నుంచి ఎన్నో నిర్ణయాలు తీసుకుని ఉంటాం. కొన్ని మంచి ఫలితాలను ఇస్తాయి. కొన్ని ప్రతికూలంగా మారుతాయి. కానీ, అమ్మగా మనం తీసుకునే నిర్ణయాలు కచ్చితత్వంతో ఉండాలి. అమ్మగా వంద శాతం ఆలోచించాలి. మా అమ్మ ప్రత్యేకించి సలహాలేం ఇవ్వదు. కానీ, ఆమె నాపట్ల ఎంత బాధ్యతతో ఉండేదో, నా పిల్లల విషయంలో నేనూ అలాగే ఉండాలని భావిస్తున్నాను.ఇటీవల రుద్ర వెబ్‌సిరీస్‌తో మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చాను. దీనికి మంచి రెస్పాన్స్ వచ్చింది. అజయ్ దేవ్‌గణ్, సునీల్ శెట్టితో కలిసి పనిచేయడం గొప్పగా అనిపించింది. చాలా కాలం తర్వాత సెట్స్ మీదికి వెళ్లినప్పుడు నా పుట్టింటికి వచ్చానన్న ఫీలింగ్ కలిగింది.నా కెరీర్ మొదట్లో విడుదలైన ధూమ్, యువ తదితర చిత్రాలు మంచి సక్సెస్ సాధించాయి. నాకు ఉత్సాహాన్నిచ్చాయి. కొన్ని పరాజయాలు నా వేగానికి అడ్డుకట్ట వేశాయి. ఇప్పుడు పిల్లలు కొంచెం పెద్దవాళ్లు అయ్యారు. నేను సినిమాల్లో నటించడానికి సిద్ధంగా ఉన్నాను. ఇప్పటికే కొన్ని ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. మంచి స్క్రిప్ట్ వచ్చి, నా పాత్ర నచ్చితే తప్పకుండా సినిమాల్లో నటిస్తాను.

# ఇండియన్ 2తో శంకర్ సరికొత్త ప్రయోగం.. నయా ప్లాన్‌తో బాక్సాఫీస్ షేక్..!

SHANKAR'S
INDIAN 2

భారతీయ సినీ జనాలతోపాటు గ్లోబల్ మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ క్రేజీయెస్ట్ ఇండియన్ మూవీస్‌లో ఒకటి ఇండియన్ 2 . కమల్‌హాసన్ -శంకర్ కాంబోలో భారతీయుడుకు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ నెట్టింట్లో హల్ చల్ చేస్తోంది.భారతీయ సినీ పరిశ్రమకు దశాబ్దాల క్రితమే హాలీవుడ్ టెక్నాలజీని పరిచయం చేసిన శంకర్ ఈ సారి హిస్టరీలో నిలిచిపోయే మరో క్రేజీ నిర్ణయం తీసుకున్నాడన్న వార్త ఇప్పుడు కోలీవుడ్ సర్కిల్‌లో ఆసక్తికరంగా మారింది. శంకర్ డీ-ఏజింగ్ టెక్నాలజీని డెవలప్ చేసే దిశగా లాస్ ఏంజెల్స్ నుంచి సాంకేతికతను తొలిసారి కోలీవుడ్‌కు పరిచయం చేయబోతున్నాడు. దీంతో శంకర్ ఉలగనాయగన్ కమల్ హాసన్‌ను సినిమాలో మరింత యూనిక్‌గా చూపించబోతున్నాడని అర్థమవుతోంది.అంతేకాదు ఇండియన్ తెలుగు, తమిళంతోపాటు ప్రధాన భారతీయ భాషల్లో విడుదల కానుండగా.. అన్ని భాషల డిజిటల్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ రూ.220 కోట్లకు దక్కించుకున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. మొత్తానికి సిల్వర్ స్క్రీన్‌పై ఈ కొత్త టెక్నాలజీ సినిమాను ఏ రేంజ్‌కు తీసుకెళ్లుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. బిగ్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసేందుకు రెడీగా ఉండే శంకర్ ఈ సారి ఇండియన్ 2 కోసం కొత్తగా ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడనేది తెలియాలంటే మరికొంతకాలం ఆగాల్సిందే.

## కేసీఆర్ ఇచ్చిన మాటపై

# నిలబడుతారా.?

- ప్రజల వ్యతిరేఖత ప్రభుత్వం పైనా ఎమ్మెల్యేల పైనా.?
- క్షేత్ర స్థాయిలో పరిస్థితులు బీఆర్ఎస్ అనుకూలంగా ఉన్నాయా.?
- కొత్త వారికి టికెట్లు అన్న కేసిఅర్ మాటనిలుపుకునేనా.?
- ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేఖతకు ఎమ్మెల్యేలే కారణమా.?
- బీఆర్ఎస్ నుండి 25 మంది సిట్టింగ్ లు అవుట్ నిజమేనా.?
- ఇతర పార్టీలనుండి వచ్చి గులాభి కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- ఏది ఏమైనా రాబోయే అసెంబ్లీ బీఅర్ఎస్ కు గడ్డుకాలమేనా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో మరి కొద్దినెలల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఉద్యమ పార్టీ కాస్త రాజకీయ పార్టీగా మారిన బీఅర్ఎస్ ఇప్పటికే రెండు సార్లు అధికారంలోకి రాగా ముఖ్యమంత్రిగా కేసీఆర్ తోమ్మిది సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తు

ముచ్చటగా మూడోసారి కూడా అధికారంలోకి రావాలని విశ్వప్రయత్నం చేస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో గెలిచే అటువంటి పరిస్థితులు ఉన్నాయా.? సిట్టింగులదరికీ టికెట్లు ఇస్తామని మూడు పర్యాయాలు చెప్పిన కేసీఆర్ ఆ మాటను నిలుపుకుంటారా.? మరి ఇన్నేళ్లుగా కష్టపడి టికెట్లు ఇస్తారన్న ఆశతో పని చేసిన ఉద్యమ నాయకుల రెండు సంవత్సరాలుగా టికెట్లు ఇస్తారని ఎదురుచూస్తున్న నాయకుల పరిస్థితి ఏమిటి ఇంకా జీవితాంతం బీఅర్ఎస్ పార్టీ జెండా మోయవలసిందేనా.? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి.

### వ్యతిరేకత ఉంది..

అధికార పార్టీ పట్ల జనంలో తీవ్ర వ్యతిరేకత ఉంది. సర్వేల్లోను ఇదే వ్యక్తమవుతుంది. దీనిని గుర్తించిన కేసీఆర్ ఈ పరిస్థితిని అధిగమించేందుకు రెండు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న నాయకులకు అవకాశం ఇచ్చి సిట్టింగులను మార్చే వ్యూహాన్ని ఎంచుకున్నట్టు ప్రచారం జరుగుతున్నది. అయితే దీనిపైనే పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో చర్చ జరుగుతున్నది. వ్యతిరేకత అంటే కేవలం ఎమ్మెల్యేల పైన కాదని ప్రభుత్వంపై కూడా వ్యతిరేకత ఉంటుందని, అలాంటప్పుడు కేవలం మమ్మల్ని మాత్రమే బలి పశువులను చేస్తారా అంటు కొంతమంది ఎమ్మెల్యేలు కెసిఆర్ ను ప్రశ్నిస్తున్నారు. ప్రజలు ప్రభుత్వంపై ఉండే వ్యతిరేకతనే స్థానిక ఎమ్మెల్యేలపై చూపుతారన్న విషయాన్ని అధిష్టానం గుర్తించాలని స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను కూడా ఎమ్మెల్యేలపై రుద్దడం సరికాదని అంటున్నారు. కానీ ఎమ్మెల్యేల పైననే చాలా వ్యతిరేకత ఉందని వ్యతిరేకతకు కారణమైన అంశాలను గుర్తించి ఎదుర్కోవాలే తప్ప వాటిని కూడా సిట్టింగుల పైకి నెట్టివేయడం చివరికి పార్టీకే నష్టం చేస్తుందని పేర్కొంటున్నారు. మరో వైపు పార్టీ శ్రేణులు కూడ సిట్టింగులను మార్చి కొత్త వారికి అవకాశం ఇస్తే ఎమ్మెల్యేల పైన ఉన్న వ్యతిరేకత పోయి పార్టీ గెలిచే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నాయి.

### 25 మంది అవుట్..

అధికార పార్టీ చేయించుకున్న సొంత సర్వేల ద్వారా చాలా నియోజకవర్గాల్లో ప్రజలు స్థానిక ఎమ్మెల్యేల పట్ల వ్యతిరేకతతో ఉన్నట్టు తెలుస్తోంది. అందులో 30 నియోజకవర్గాల ప్రజల్లో స్థానిక ఎమ్మెల్యేలపై చాలా వ్యతిరేకత తీవ్రంగా ఉన్నట్టు సమాచారం. ఇతర పార్టీల నుంచి వచ్చిన 15 మందిలో సగం మంది ఎమ్మెల్యేల పట్ల జనం వ్యతిరేకంగా ఉన్నట్టు పార్టీ సర్వేలో తేలిందని సమాచారం. గత ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిచిన 88 స్థానాలకు తోడు ఇతర పార్టీల నుంచి పదిమంది ఎమ్మెల్యేలు అధికార పార్టీ కండువా కప్పుకున్న విషయం తొలిసిందే. తాజా సర్వేల ఆధారంగా తీసుకుంటే ఈ 103 మందిలో ఇప్పుడు 25 మందికి పైగా సిట్టింగ్ లపై తీవ్ర వ్యతిరేకత, మరో 25 మందికి పైగా స్థానంలో కొంతమేర వ్యతిరేకత ఉన్నట్టు తేలిందని తెలుస్తోంది. వీటిలో తీవ్ర వ్యతిరేకత ఉన్న స్థానాల్లో కొత్త అభ్యర్థులను బరిలోకి దింపుతారనే వార్తలు గుప్పుమనగా, ఈ స్థానాల్లో ఏ రకంగా చూసినప్పటికీ పార్టీ గెలుపు కష్టమే అనే అభిప్రాయం రావడంతో అభ్యర్థిని మార్చే వ్యూహం అమలు చేస్తారని ప్రచారం జరుగుతుంది. అయితే కేసీఆర్ ఆదేశం మేరకు తాము మొత్తం నియోజక వర్గాల్లో ఉంటున్నామని, రెండు సార్లు అధికారం ఇచ్చాం కదా మూడోసారి కూడానా అనే వైఖరి ప్రజల్లో ఉన్నట్టు తమ దృష్టికి వస్తున్నదని కొంతమంది బీఅర్ఎస్ ఎమ్మెల్యేలు చెబుతున్నారు. రెండుసార్లు వరుసగా ప్రభుత్వం ఉండటం, దీనికి తోడు నియంతృత్వ ధోరణలు పెరిగిపోయాయి అన్న అసంతృప్తి, కొందరి పెత్తనమే నడుస్తుందనే భావన ఇలాంటివన్నీ కలగలిసి ప్రభుత్వంపై వ్యతిరేకతకు దారితీసాయని అంగీకరిస్తు ఈ పరిస్థితులలో కేవలం సిట్టింగ్ లకు పొరపాటున ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే అసలుకే మోసం వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. మరి కేసీఅర్ మదిలో ఏముందో వేచిచూడాల్సిందే.

---

## రేవంత్ రెడ్డి, వైఎస్ షర్మిలది

# ఒకే డిమాండ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్‌కు తన పాలనపై నమ్మకం ఉంటే.. సిట్టింగులందరికీ సీట్లివ్వాలన్నారు. అంతేగాక, కేసీఆర్ కూడా గజ్వేల్ నియోజకవర్గం నుంచే పోటీ చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని.. అక్కడ కూడా తమ పార్టీనే గెలుస్తుందని రేవంత్ వ్యాఖ్యానించారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లు రవి, గద్వాల జిల్లా పరిషత్ ఛైర్మన్ సరిత, ఆమె భర్త తిరుపతయ్య ఆధ్వర్యంలో గద్వాల నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన 30 మంది సర్పంచ్‌లు, 12 మంది ఎంపీటీసీలతోపాటు పలువురు నాయకులకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ గద్వాల జిల్లా అమ్మవారి బంగ్లాలో బందీ అయ్యిందని ఆరోపించారు. గద్వాల ప్రజలను బంగ్లా ముందు బానిసలుగా మార్చారన్నారు. పాలమూరు వెనకబడ్డ జిల్లా కాదు.. వెనుకబడిన వారిని నడిపించే జిల్లాగా చాటాలని పిలుపునిచ్చారు. గద్వాల కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని రేవంత్ అన్నారు. పాలమూరులో అన్ని ఎమ్మెల్యే స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని పిలుపునిచ్చారు.

### కేసీఆర్‌కు షర్మిల సవాల్

దమ్ముంటే సిట్టింగ్‌లకు మళ్లీ సీట్లు ఇచ్చి ఎన్నికల బరిలో నిలపాలని సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల. ట్విట్టర్ వేదికగా ఆమె కేసీఆర్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. 'ఉద్యమ సెంటిమెంట్ తో మొదటిసారి ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన దొర గారు.. రెండోసారి తెలంగాణ ఆత్మగౌరవం పేరుతో కుర్చీని కాపాడుకున్నారు. తొమ్మిదేండ్ల నుంచి అవినీతి ఏరులై పారించి, ఇచ్చిన హామీలన్నీ ఎగ్గొట్టాడు' అంటూ మండిపడ్డారు. 'కుటుంబానికి పదవులు కట్టబెట్టి, ఉద్యమ ద్రోహులను నెత్తిన పెట్టుకున్నాడు. ఇన్నాళ్లు దొర గారు దర్జాగా గడీల్లో ఉంటే ఎమ్మెల్యేలు బందిపోట్ల లెక్క ప్రజల మీద పడి దోచుకున్నారు. కబ్జాలకు,అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. ప్రశ్నించిన వాళ్లను చితకబాదారు. ఎన్నికలొచ్చే సరికి సొంత పార్టీ ఎమ్మెల్యేలపై జనం గుర్రుగా ఉన్నారని తెలుసుకున్న దొర గారు ఉలిక్కిపడుతున్నారు' అని వ్యాఖ్యానించారు షర్మిల.

---

## హే రాం హెల్మెట్ దొంగ

# మార్కెట్లో టొమాటో చోరీ

- దేశానికే మధనపల్లి టొమాటో రైతు ఆదర్శం,
- అన్ని రాష్ట్రాలకు అక్కడి నుంచి సప్లయ్.
- తెలంగాణ రాష్ట్రంలో టొమాటో సాగు ఏకైక రైతు మైపాల్ రెడ్డి.
- జూన్ 25 నుంచి నిన్నటి వరకు
- టొమాటోపైన కోటి ఎనబై లక్షలు లాభం.
- నిన్న బాక్స్ టొమాటో ధర ఇరవై ఐదు వందలు.
- బోయిన్పల్లి మార్కెట్కి అనంతపూర్ సీజన్ బంద్,
- మదనపల్లి సీజన్ సప్లయ్ తక్కువ

**కంటోన్మెంట్ (ప్రశ్నన్యూస్)** రైతన్న పొలంలోనే కాదు, మార్కెట్లల్లో కూడా టొమాటో దొంగతనాలు జరుగుతున్నాయి అంటే అందరూ ఆశ్చర్యపోతున్నారు. జులై మొదటి వారంలోనే వరుణుడు ఉత్తర భారతదేశంలో ఉరుములు మెరుపులతో భారీ నుంచి అతి భారీ వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తూ , అక్కడి ప్రజల ఆవాసాలు ఆనవాలు లేకుండా తుడిచి పెట్టుకు పోయేటట్లు చేశాడు . అదిగాక వర్షాల కారణంగా ఉత్తర భారత దేశంలో రైతన్నల గోస వర్ణించలేనిది. అలాగే ఈశాన్యరాష్ట్రాల్లోమహానగరాలనికూడా వదలని వరదలు. నిత్యవసర వస్తువులే కాదు, కూరగాయల పైన కూడా ప్రభావం చూపిందివర్షాలు. ఇక అసలువిషయానికి వస్తే తెలంగాణ రాష్ట్రం లో టొమాటో వంద దిగకుండా కొండపై మకాం వేసిప్రభుత్వాన్ని వెక్కిరిస్తోంది. గతనెల రోజుల నుంచి టొమాటో ధర చూసి నగరప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రజలు ధైర్యం చేసి కొందాం అంటే యాభై కిఆరు టొమాటోలను చూసి ముక్కునవేలు వేసుకుంటున్నారు టొమాటో ప్రియులు. తెలంగాణ రాష్ట్రం లో వివిధ జిల్లాల నుంచి వచ్చే టొమాటోరాక చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జంటనగరాల చుట్టు పక్కల జిల్లాలో రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి,యాదాద్రి భువనగిరి జిల్లాలో టొమాటో సాగు వర్షల కారణంగా గణనీయంగా పడిపోయింది. అలాగే మన రాష్ట్రంలోనే ఈ పరిస్థితి లేదు, దేశం మొత్తం ఇదేపరిస్థితి ఏర్పడింది. టొమాటో ధరలు మండిపోతున్న నేపధ్యంలో దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. మొన్న మహారాష్ట్రలో రైతు పొలంలో టొమాటో చోరీ కాగా, తాజాగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కూరగాయల మార్కెట్లో గుర్తు తెలియని వ్యక్తి హెల్మెట్ ధరించి మూడు ట్రేల టొమాటోలను చోరీ చేశాడు. శుక్రవారం రాత్రి ఈ సంఘటన చోటు చేసుకోగా ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. జహీరాబాద్సమీపంలోని గ్రామానికి చెందిన రైతు ,జహీరాబాద్ కూరగాయల మార్కెట్ యార్డు లో కమీషన్ ఏజెంట్ వద్ద మూడు ట్రేల టొమాటోలను కొనుగోలు చేసిఅతని వద్దే దాచుకున్నాడు. శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి బైక్ పై వచ్చిచోరీ చేసినట్లు మార్కెట్ సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. సీసీ ఫుటేజ్ ఆధారంగామార్కెట్ అధికారులుపోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పదుల సంఖ్యలో టొమాటో చోరీ రాజాల కథలు వెలుగులోకి వేస్తున్నాయి. టమాటో సాగు గణనీయంగా తగ్గడంతో రాష్ట్రంలోనే కాదు ఏకంగా దేశంలోనే సమస్య జటిలం అవుతుంది. తెలంగాణ నికి ఏకైక రైతు మైపాల్ రెడ్డి దికైయ్యాడు. జిన్నారం మండలం, కౌడిపల్లి గ్రామానికి చెందిన బాన్సువాడ మైపాల్ రెడ్డి తనకున్న ఎనిమిది ఎకారాల్లో టొమాటోను గతనెల రోజులుగా సాగుచేస్తున్నారు. ఇప్పుడ మైపాల్ రెడ్డి సాగు చేసిన టమాటా నే బోయిన్పల్లి మార్కెట్ యార్డు కు వస్తుంది. మరొ అద్భుతమైన విషయం ఏమిటంటే ఈరైతు జూన్ ఇరవై ఐదు నుంచి(26రోజులు) మొన్నటి వరకు సుమారు కోటి ఎనభై లక్షల రూపాయలు టొమాటో సాగు చేయగా వచ్చిన లాభం. తెలంగాణకు మైపాల్ రెడ్డి రైతుఆణిముత్యం అయితే, దేశానికి మదనపల్లి రైతులు ఆదర్శం అయ్యారు. ప్రస్తుతానికి దేశంలో ఉన్న పలు రాష్ట్రాలకే కాదు, తెలంగాణ రాష్ట్రానికి కూడా మదనపల్లి దికైంది. డాక్టర్బీ. ఆర్. అంబేద్కర్కూరగాయల మార్కెట్ యార్డుకి సీజన్లో టొమాటో అనంతపురం జిల్లా నుంచి ఇరవై వేల బాక్సులు దిగుమతి అవుతాయి. అదే సీజన్ లో మదనపల్లి నుంచి కూడా పది నుంచి పన్నెండు వేల బాక్సులు దిగుమతి అవుతున్నాయి అంటే మనకి ఏ స్థాయిలో టొమాటో డిమాండ్ ఉందో ఇట్టే అర్థమవుతుంది. కానీ ప్రస్తుతం వర్షాలు కారణంగాఅనంతపూర్ దిగుమతి శూన్యం, మదనపల్లి నుంచి ఐదు నుంచి ఆరు వేల బాక్సులు దిగుమతి అవుతున్నాయి, సుమారు పన్నెండు వేల భారీ వాహనాలు బోయిన్పల్లి మార్కెట్ యార్డు కి చేరుతున్నట్లు సమాచారం. ఈ టొమాటో ధరలు దిగి రావాలంటే, జంటనగరాల చుట్టు పక్కల నుంచి వస్తేగాని సామాన్యులకు అందుబాటులో ధరలు ఉండవు.,ప్రస్తుతం మరొ నెల గడుస్తే కానీ లోకల్ పంట రాదని, అప్పటిదాకా ఎరుపెక్కి న టొమాటో కొనాల్సిందేనని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చెప్పినట్లు కలియు గంలో వింతలు విశేషాలు చోటు చేసుకుంటున్నాయి అని చెప్ప కనే చెప్పారు స్వామి వారు.

---

## ఇంటి పరిసరాలు బాగుంటేనే..

## కుటుంబం, సమాజం బాగుంటుంది

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన కుటుంబం, సమాజం సాధ్యమవుతుందని మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రతి ఒక్కరూ ఆదివారం ఉదయం 10 గంటలకు 10 నిమిషాలు కేటాయించి కుటుంబ సమేతంగా ఇంటి పరిసరాలను, నిల్వ ఉండే నీటిని శుభ్రం చేసుకుందామని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదివారం ఉదయం 10 గంటలకు 10 నిమిషాలు.. దోమల నివారణ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. కోకాపేటలోని తన నివాసంలో 10 నిమిషాలు దోమల నివారణ కోసం ఇంటి పరిసరాలలో నిల్వ ఉండే నీరును స్వయంగా తొలగించి చెత్తను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్షాకాలంలో అంటు వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుందన్నారు. మరీ ముఖ్యంగా ఇంటి పరిసరాలు శుభ్రంగా లేకున్నా, నీటి నిల్వ ఉండటంతో దోమలు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉంటుందని చెప్పారు. వాటి ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు దూరంగా ఉండాలంటే దోమల నివారణకు అందరూ కృషి చేయాలని మంత్రి సూచించారు. పూల కుండీలు, కొబ్బరి చిప్పల్లో నిల్వఉండే నీళ్లలో దోమల లార్వా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకుంటే ప్రతీ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని మంత్రి తెలిపారు.

---

## ఆ అనాథ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకై

## మంత్రి కేటీఆర్ కీలక నిర్ణయం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్.. ప్రతి సందర్భంలో వినూత్నంగా ఆలోచిస్తారు. సమాజానికి ఏదో ఒక మంచి పని చేయాలని పరితపిస్తారు. ఏ పని చేసినా పది మందికి ఉపయోగపడే విధంగా ఉండాలని తాపత్రయ పడుతుంటారు. అలా ఎంతో ఉదార స్వభావంతో ఆలోచించే కేటీఆర్.. రేపు నిర్వహించుకోబోయే తన పుట్టిన రోజును కూడా వినూత్నంగా నిర్వహించాలని నిర్ణయించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడలో నడుస్తున్న స్టేట్ హోంలోని అనాథ పిల్లలకు తన వంతు సాయం చేయాలని నిర్ణయించుకున్నట్లు కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. తన 47వ పుట్టిన రోజు సందర్భంగా.. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా 10, 12వ తరగతుల్లో ప్రతిభావంతులైన 47 మంది పిల్లలకు, ప్రొఫెషనల్ కోర్సుల నుంచి మరో 47 మంది పిల్లలకు వ్యక్తిగతంగా అండగా ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ విద్యార్థులందరికీ ఉచితంగా ల్యాప్ టాప్‌లు అందిస్తానని తెలిపారు. వారి బంగారు భవిష్యత్‌కై బెస్ట్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా రెండేండ్ల పాటు అత్యుత్తమ కోచింగ్ ఇప్పిస్తానని స్పష్టం చేశారు. ప్రతి రోజు గెలవాలనుకునే ఆ పిల్లల కలలను సాకారం చేసే దిశగా ముందడుగు వేయాలన్నారు కేటీఆర్. తన బర్త్ డే సందర్భంగా ప్రకటనల కోసం డబ్బులు ఖర్చు చేయకుండా.. ఎవరికి తోచిన మార్గంలో వారు అనాథ పిల్లలకు సహాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను కోరుతున్నానని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588